# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -19 | శుక్రవారం 29-9-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




8లో కాంబినేషన్ అదిరింది..




## మణిపూర్‌లో వలసదారుల బయోమెట్రిక్ నమోదు గడువు పొడిగింపు

- మణిపూర్‌లో అల్లర్లు తగ్గుముఖం
- మయన్మార్ నుంచి ఇక్కడికి వలస వచ్చినవారిని లెక్కించాలి
- మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి వలస వచ్చిన వారు కూడా కారణమై ఉండవచ్చు
- మే 29న కేంద్ర హోంశాఖ అక్రమ వలసదారుల బయోమెట్రిక్

## గణేశ్ నిమజ్జనంలో సందడి చేసిన WWE స్టార్

ఆదిలాబాద్ సాంస్కృతికం **జనవాహిని,** డబ్ల్యూడబ్ల్యూఈ సూపర్ స్టార్ రెజ్లర్ ది గ్రేట్ ఖలీ ఆదిలాబాద్‌లో సందడి చేశారు. గురువారం మహాలక్ష్మి గణేశ్ మండల్ అధ్యక్షుడు ఆదిత్య ఖండేష్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జోత్సవ శోభాయాత్రలో ఖలీ పాల్గొని నగరంలో సందడి చేశారు.తమ అభిమాన రెజ్లర్‌ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఖలీ ప్రజలను కోరారు.





### శోభాయమానంగా

## గణేశ్ నిమజ్జనం

- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భక్తుల కోలాహలం
- తీన్మార్ స్టెప్పులతో ప్రజల ఉత్సాహం
- స్టెప్పులతో అదరగొట్టిన పోలీసులు
- పోలీసుల పహారా,సిసి కెమెరా కనుసన్నల్లో నిమజ్జనం
- ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ నిమజ్జనాలు

హైదరాబాద్,సెప్టెంబర్28 **జనవాహిని,**

ఏటా పదిరోజులపాటు పూజలు అందుకుని సాగే గణేశ్ విగ్రహాల నిమజ్జనం సాఫీగా ముగిసింది. డ్యాన్సులు, కోలాటాలు, డప్పుల దరువుల మధ్య వినాయకులంతా గంగమ్మ ఒడికి చేరారు. ఖైరతాబాద్ వినాయకుడు కూడా గంగమ్మ ఒడిలో సేదదీరారు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. పోలీసులు పహారా, సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రజలంతా ప్రశాంతంతగా వేడుకల్లో పాల్గొన్నారు. నిమజ్జనం సవ్యంగా సాగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, నిమజ్జన కార్యక్రమం సవ్యంగా సాగుతోందని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అన్నారు. ఈ నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న ఆయన గురువారం చార్మినార్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఖైరతాబాద్ వినాయకుడి విగ్రహాన్ని షెడ్యూల్ ప్రకారమే నిమజ్జనం చేస్తున్నామన్నారు. దాదాపు 90శాశం వినాయక నిమజ్జనాలు పూర్తయ్యాయి. మిగిలినవి ఉంటే శుక్రవారం ఉదయం వరకు

మిగతా 2లో







## రంపం పట్టిన రాహుల్..

### వడ్రంగి పనివారితో చిట్‌చాట్

దిల్లీ:జనశబ్దం,జనవాహిని,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో కొత్త అవతారం ఎత్తారు. మొన్నటికి మొన్న ట్రాక్టర్ దుక్కి దున్ని వరినాట్లు వేసిన రాహుల్..ఇటీవల రైల్వే స్టేషన్‌లో హమాలీలతో ముచ్చటించడంతో పాటు కూలీ అవతారమూ ఎత్తారు. తాజాగా దిల్లీలోని అతిపెద్ద ఫర్నీచర్ మార్కెట్ కృతి నగర్‌లో పర్యటించారు. అక్కడి వడ్రంగి పనివారిని కలిసి వారితో మాట్లాడారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పనిలో పనిగా ఫర్నీచర్ తయారీలో తాను ఓ చేయి వేశారు.ఫర్నీచర్ మార్కెట్ పర్యటనకు సంబంధించిన చిత్రాలను రాహుల్ స్వయంగా పోస్ట్ చేశారు
అద్భుతమైన కళాకారులు కూడా. వారి నుంచి కొన్ని నైపుణ్యాలుతెలుసుకోవడంతో పాటు నేర్చుకోవడానికి ప్రయత్నించా" అంటూ రాసుకొచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ఈ చిత్రాలను పోస్ట్ చేస్తూ 'భారత్ జోడో యాత్ర' కొనసాగుతోంది అని క్యాప్షన్



## అవినీతి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి

- ఆధారాలతోనే సీఐడీ చంద్రబాను అరెస్ట్ చేసింది
- ఆ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నాడన్నారు.
- ఎన్నికల్లో ఆయనకు 23 సీట్లు వచ్చాయని, జైలుకు వెళ్లిన తేదీ కూడా 23
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

2లో

## ఎలాంటి అవకతవకలు జరగలేదు

- ఎంతో పారదర్శకంగా పరీక్షను నిర్వహించాం
-గ్రూప్?-1 ప్రిలిమ్స్? పరీక్షపై టీఎస్?పీఎస్సీ వివరణ




హైదరాబాద్,సెప్టెంబర్28జనవాహిని,
తెలంగాణ గ్రూప్?-1 ప్రిలిమ్స్? పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని టీఎస్?పీఎస్సీ తెలిపింది. జూన్? 11న జరిగిన ప్రిలిమ్స్? పరీక్షపై ఈ మేరకు తాజాగా వివరణ ఇచ్చింది. 258 పేపర్లు అదనంగా వచ్చాయన్న ఆరోపణలపై ఈ మేరకు టీఎస్?పీఎస్సీ ఒక ప్రకటనను విడుదల చేసింది. అప్పుడు

మిగతా 2లో

## నేడు 'వైఎస్సార్ వాహన మిత్ర' 5వ విడత నిధుల విడుదల

వర్చువల్ గా లబ్దిదారుల ఖాతాలో జమ చేయనున్న సిఎం

2,75,931 మంది లబ్ధిదారులకు ప్రయోజనం

రూ.275.93 కోట్ల ఆర్థిక సహాయం జమ

మిగతా 2లో

అమరావతి,సెప్టెంబర్2**జనవాహిని,,** ,నేడు వైఎస్సార్ వాహన మిత్ర' నిధులను సీఎం జగన్ విడుదల చేయనున్నారు. వరుసగా ఐదో ఏడాది వైఎస్సార్ వాహన మిత్ర నిధులను విజయవాడలోని విద్యాధరపురంలో వర్చువల్ గా లబ్దిదారుల ఖాతాలో జమ చేయనున్నారు ముఖ్యమంత్రి. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ పథకం కింద 2,75,931 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర నుంది. రూ.275.93 కోట్ల ఆర్థిక సహాయం చేకూరనుంది. వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద ఇప్పటి



## స్వామినాథన్ మృతికి కెసిఆర్, మంత్రుల సంతాపం

దేశం గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిం దని నివాళి




## సీఎం స్టాలిన్, ఉదయనిధిపై ఫైర్..

### అన్నాడీఎంకే కీలక ప్రకటన

- తమిళనాడు పాలిటిక్స్‌లో కొత్త ట్విస్ట్
-సీఎం స్టాలిన్, ఉదయనిధికి అన్నాడీఎంకే కౌంటర్
-అన్నామలై తొలగింపు ప్రకటనపై క్లారిటీ
-స్పీడ్ పెంచిన పళణిస్వామి



# 'రాష్ట్ర నిధులు దోచేసి నిప్పు అని చెప్పుకుంటే సరిపోతుందా?'

(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు నాయుడు తన హయాంలో చేసిన స్కాములు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.
'అసెంబ్లీలో స్కిల్ స్కామ్‌పై సుదీర్ఘ చర్చ జరిగింది. మరి ఆ సమావేశాల్ని నుంచి టీడీపీ సభ్యులు పారిపోయారు. టీడీపీ సభ్యులు ఎందుకు పారిపోవాల్సి వచ్చిందో చెప్పాలి. టీడీపీ సభ్యుల ప్రవర్తనను ప్రతి ఒక్కరూ అసహ్యించుకుంటున్నారు. చంద్రబాబు చేసిన స్కామ్‌లను సంబంధిత అధికారులు బయటపెడితే అదేదో రాజకీయ కక్ష సాధింపు అంటూ మాట్లాడటం సరికాదు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎల్లో మీడియా దారుణంగా ప్రవర్తించింది. చంద్రబాబు తప్పు చేయకపోతే కోట్లు పెట్టి లాయర్లను ఎందుకు పెట్టుకుంటాడు. అన్ని ఆధారాలతో చంద్రబాబును అరెస్టు చేశారు' అని తెలిపారు.గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఏమన్నారంటే..చంద్రబాబు అవినీతి ప్రపంచమంతా తెలిసిపోయింది
దీనిపై అసెంబ్లీలో చర్చకు రాకుడా టీడీపీ నేతలు పారిపోయారుతమ బండారం బయట పడుతుందని తెలిసి టీడీపీ వారు వెళ్లిపోయారుపైగా స్పీకర్ పై దాడి చేయటం, విజిల్స్ వేయటం, తిడ కొట్టటం వంటి అరాచకాలు చేశారువారి అరాచకం అంతా ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుకోవటానికేటీడీపీ వారు అడిగిందే మొదట టేకప్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారుఅందుకే బిఎసీలో కూడా పాల్గొనకుండా పరారయ్యారురెండో రోజు కూడా బాలకృష్ణతో సహా టీడీపీ వారంతా అడ్డగోలుగా వ్యవహరించారు
?ఎందుకు ఇలా చేస్తున్నారని అడిగితే సమాధానం చెప్పరువారు ఇచ్చిన వాయిదా తీర్మానం మీదనే చర్చిద్దామన్నా కూడా రాలేదువిజిల్స్ వేసిన ముగ్గురినే సస్పెండ్ చేస్తే మిగతావారు కూడా ఎందుకు సభ నుండి పారిపోయారో ప్రజలకు చెప్పాలిస్పీకర్ మీద పేపర్లు వేశారు, టేబుల్ మీద అద్దం పగులకొట్టారు
?బయటకు వెళ్లి పవర్ పాయింట్ ప్రజంటేషన్ అంటూ హడావుడి చేశారుఅదే చర్చ సభలో పెడితే మేము సమాధానం చెప్పేవాళ్లంచంద్రబాబు అరెస్టు అయ్యాక ఎల్లోమీడియా పిచ్చి పీక్ స్టేజ్ కి వెళ్లింది
?దీన్ని ఎల్లో ఇజం అనాలో ఏమనాలో కూడా అర్థం కావటం లేదునిజంగా చంద్రబాబు నిప్పు ఐతే మరి సభలో ఎందుకు చర్చించలేదు?మా దగ్గర అన్ని సమాధానాలు ఉన్నాయని తెలిసి మూడో రోజు నుండి ఇక సభకు రాలేదుదేవాలయంలాంటి అసెంబ్లీలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి

## స్వామినాథన్ మృతికి కెసిఆర్,మంత్రుల సంతాపం

హైదరాబాద్,సెప్టెంబర్28 భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల ముఖ్య మంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. దేశ వ్యవసాయరంగం పెద్ద దిక్కును కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ వినూత్న పద్ధతులు చేర్చారు. స్వామినాథన్ కృషి వల్లే ఆహారాబి వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. రైతుల గుండెల్లో స్వామినాథన్ చిరస్థాయిగా నిలిచిపోతారని కేసీఆర్ పేర్కొన్నారు. భారతీయ హరిత విప్లవానికి జాతిపితగా కీర్తించబడే ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ గురువారం మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. భారతీయ వ్యవసాయ రంగంలో ఆయన అనేక విప్లవాత్మక మార్పులను సృష్టించారు. అత్యధిక స్థాయిలో దిగుబడిని ఇచ్చే అనేక వరి వంగడాలను ఆయన డెవలప్ చేశారు.

తక్కువ ఆదాయం ఉన్న రైతులకు .. దిగుబడిని పెంచే అనేక పద్ధతులను ఆయన నేర్పారు. 1987లో స్వామినాథన్‌కు వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అవార్డు దక్కింది. ఆ తర్వాత ఆయన చెన్నైలో ఎంఎస్ స్వామినాథన్ రీసర్చ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. స్వామి నాథన్ అనేక అంతర్జాతీయ అవార్డులను గెలుచుకు న్నారు. 1971లో ఆయన రామన్ మెగస్సేసే అవార్డును సొంతం చేసుకున్నారు. 1986లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డు ఆయన్ను వరించింది.
స్వామినాథన్‌కు భార్య మీనాతో పాటు ముగ్గురు కుమార్తెలు సౌమ్యా స్వామినాథన్, మధురా స్వామినాథన్, నిత్యా స్వామినాథన్ ఉన్నారు.
ప్రపంచ ఆరోగ్య సంస్థలో సౌమ్యా స్వామినాథన్.. చీఫ్ సైంటిస్టుగా ఉన్న విషయం తెలిసిందే. భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మరణం వ్యవసాయ రంగానికి తీరనిలోటు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## అవినీతి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి

అమరావతి,సెప్టెంబర్28: చంద్రబాబు అవినీతి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్. మీడియాతో మాట్లాడుతూ.. ఆధారాలతోనే సీఐడీ చంద్రబాను అరెస్ట్ చేసిందన్నారు. ఓటులకు కూడా పూర్తి వివరాలు సమర్పించడంతోనే బెయిల్ కు అవకాశం లేకుండా పోతోందని, చంద్రబాబు హయాంలో జరిగిన. స్కాం లు ఒక్కోటి బయటకు వస్తున్నాయన్నారు. ఆయనకు 23 నెంబర్ కలిసి వస్తోందని, ఆ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నాడన్నారు. గత ఎన్నికల్లో ఆయనకు 23 సీట్లు వచ్చాయని, జైలుకు వెళ్లిన తేదీ కూడా 23 అని ఆయన అన్నారు. చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నేతల సైలెంట్ గా ఉంటే వైసీపీ నుంచి జంప్ అయిన ఎమ్మెల్యేల హడావుడి ఎక్కువగా ఉందన్నారు. మునిగిపోయే పడవలో కూర్చున్న ఆ నేతలు ఎక్కువ రోజులు రాజకీయం చేయలేరని, నెల్లూరు జిల్లాలో ఒక నేత పెద్దమనిషి లాగా ముసుగేసుకుని తిరుగుతున్నారన్నారు. త్వరలో ఆయన కూడా లోపలికి వెళ్తారంటూ అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడే వారు వారి వయస్సుతో సంబంధం లేకుండా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొంటారని అనిల్ నొక్కి చెప్పారు. నేరం నేరమేనని, భవిష్యత్తులో చంద్రబాబు అదనపు కేసులు ఎదుర్కోవాల్సి రావచ్చని స్పష్టం చేశారు.

## నేడు 'వైఎస్సార్ వాహన మిత్ర 5వ విడత నిధుల విడుదల

(మొదటి పేజి (తరువాయి)

వరకు ప్రభుత్వం 1302 కోట్లు అందించింది. పర్యటన కోసం సీఎం జగన్ ఉదయం 10.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయల్దేరనున్నారు. విద్యాధరపురం స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని, బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తారు. సభ ముగిసిన అనంతరం తిరిగి తాడేపల్లి చేరుకుంటారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

## విద్వేషపూరిత వ్యాఖ్యలకు ప్రమోషన్ ఇచ్చారు

### – కపిల్ సిబాల్

జైపూర్: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బీజేపీ ఎంపీ రమేష్ బిధూరీ.. బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఆయన చేసిన మతపరమైన వ్యాఖ్యలను స్వయంగా బీజేపీ నేతలే ఖండించగా పార్టీ అధిష్టానం మాత్రం ఆయనకు జైపూర్‌లోని టోంక్ జిల్లా ఎన్నికల ప్రచార నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. దీనిపై మరోసారి డానిష్ అలీ స్పందిస్తూ ఇది ఆయన చేసిన విద్వేషపూరిత వ్యాఖ్యలకు దక్కిన బహుమతి అయి ఉంటుందని అన్నారు.ప్రమోషన్..
పార్లమెంట్‌లో రమేష్ బిధురీ చేసిన వ్యాఖ్యలకు ఆయనపై సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్న అధిష్టానం ఆయనకు టోంక్ జిల్లా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను అప్పగించి అందరినీ ఆశ్చర్యపరిచింది. గుర్జార్ సామాజిక వర్గానికి చెందిన ఆయన టోంక్ జిల్లాలోని నాలుగు స్థానాల్లో పార్టీ ప్రచార బాధ్యతలను నిర్వహించనున్నారు. ఈ నాలుగు స్థానాల్లో ఒక చోట ఆ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ పోటీ చేయనుండటంతో ఇక్కడ పోటీ ఎలా ఉండబోతోందోనన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటికే బాధ్యతలు స్వీకరించిన రమేష్ బిధూరీ బుధవారం ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సీపీ జోషి నేతృత్వంలో జరిగిన సమావేశంలో కూడా పాల్గొన్నారు.

## సీఎం స్టాలిన్, ఉదయనిధిపై ఫైర్..

### అన్నాడీఎంకే కీలక ప్రకటన

చెన్నై: తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇటీవలే ఎన్డీయేకు గుడ్ బై చెప్పిన అన్నాడీఎంకే తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం కొత్త కూటమిని ఏర్పాటు చేస్తామని అన్నాడీఎంకే వెల్లడించింది. ఈ ?క్రమంలో తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే, బీజేపీ పార్టీపై అన్నాడీఎంకే నేతలు ఘాటు విమర్శలు చేశారు.
2024 ఎన్నికల నాటికి కొత్త కూటమి..
అయితే, తమిళనాడులోకి క్రిష్ణగిరిలో అన్నాడీఎంకే నేత మునుస్వామి మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సీఎం స్టాలిన్, ఆయన కొడుకు ఉదయనిధి స్టాలిన్ చెబుతున్నట్టు తాము బీజేపీతో తాము కూటమిలో లేమని స్పష్టం చేశారు. మేం బీజేపీతో పొత్తు తెంచుకుంటే ఎలా ఉంటుందో వారికి తెలుసు. అందుకే భయంతో వారు ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. బీజేపీతో నాలుగేళ్ల బంధాన్ని తెంచుకున్నట్టు తెలిపారు. పళానిస్వామి సారథ్యంలో కొత్త కూటమిని ఏర్పాటు చేసి నాయకత్వం వహిస్తామన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం కొత్త కూటమిని ఏర్పాటు చేస్తామన్నారు.

**అన్నామలైపై కీలక ప్రకటన..**

ఇదే సమయంలో తాము తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నమలైని పదవి నుంచి తొలగించాలని కోరలేదని స్పష్టం చేశారు. అన్నాడీఎంకే వంటి పెద్ద పార్టీ ఒక పార్టీని వారి రాష్ట్ర అధ్యక్షుడిని తొలగించాలని కోరుతుందని అనుకోవడం చిన్నపిల్లల మనస్తత్వం. మేం అలాంటి పొరపాటు ఎప్పుడూ చేయం. వేరే పార్టీ ఎలా పని చేయాలో చెప్పే అనాగరిక నేతలం మేం కాము. అన్నాడీఎంకే అలాంటి పార్టీ కాదని వివరణ ఇచ్చారు.మరోవైపు.. అన్నాడీఎంకే సీనియర్ నేత జయకుమార్ మీడియాతో మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఇకపై కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. కొత్త కూటమి విషయంగా ఎన్నికల సమయంలో నిర్ణయం ఉంటుందని, తమ ప్రధాన కార్యదర్శి పళణిస్వామి అన్ని విషయాలను త్వరలో ప్రకటిస్తారన్నారు.

**స్పీడ్ పెంచిన పళణిస్వామి..**

ఇదిలా ఉండగా.. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పగ్గాలు చేపట్టిన అనంతరం పళణి స్వామి పార్టీలో మార్పులు చేర్పులకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు జిల్లాలకు కొత్త కార్యదర్శులను బుధవారం నియమించారు. మరికొన్ని జిల్లాల కార్యదర్శులలో స్వల్ప మార్పులు చేశా రు. అనుబంధ విభాగాలకు కార్యదర్శులను నియమించారు. ఈ మేరకు కన్యాకుమారి జిల్లా కార్యదర్శిగా మాజీ మంత్రి దళవాయి సుందరం, తిరుచ్చి మహానగర కార్యదర్శిగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాసన్, పెరంబలూరు జిల్లా కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే తమిళ్ సెల్వం, తంజావూరు తూర్పు కుంబకోణం కార్యదర్శి రామనాథన్, తంజావూరు సెంట్రల్ జిల్లా కార్యదర్శిగా శరవణన్, తేని జిల్లా (తూర్పు) కార్యదర్శిగా రామర్, (పశ్చిమం) జక్కయ్యన్‌ను నియమించారు. అలాగే, రాణి పేట, తిరువణ్ణామలై, తిరునల్వేలి, తదితర మరికొన్ని జిల్లాలలో కార్యదర్శులు మార్పు జరిగింది. అయితే, ఒక జిల్లా నుంచి మరోజిల్లాకు కార్యదర్శుల పోస్టులను బదిలీ చేసే రీతిలో నియామకాలు జరిగాయి.

## సమన్వయ కమిటీ చైర్మన్‌గా నాదెండ్ల

### జనసేన సమావేశంలో పవన్ కళ్యాణ్ ప్రకటన

అమరావతి,సెప్టెంబర్28 జనసేన, తెలుగుదేశం సమన్వయ కమిటీ చైర్మన్‌గా నాదెండ్ల మనోహర్‌ను పవన్ కళ్యాణ్ నియమించారు. వచ్చే ఎన్నికలకు జనసేన – టీడీపీ కార్యకర్తలు కలిసి పని చేసేలా ఈ సమావేశంలో నాదెండ్ల మనోహర్ జనసేన నాయకులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్(ఔజీటIనిటెజీ ఓజీనినీరజీస) అధ్యక్షతన
గురువారం నాడు సమావేశం జరిగింది. ఈ భేటీ కొద్దిసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ జనసేన – టీడీపీ పొత్తు అంశంపై స్పష్టమైన ప్రకటన చేసిన క్రమంలో క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, వారాహి విజయ యాత్రపై చర్చించారు.

## మణిపూర్‌లో వలసదారుల బయోమెట్రిక్ గడువు పొడిగింపు

ఇంఫాల్: మణిపూర్‌లో అల్లర్లు తగ్గుముఖం పట్టి అక్కడ పరిస్తితి ఇప్పుడిప్పుడే యధాస్థితికి చేరుకుంటోంది. అంతకుముందు మయన్మార్ నుంచి ఇక్కడికి వలస వచ్చినవారిని లెక్కించాల్సిందిగా కేంద్ర హోంశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే.దీని గడువు సెప్టెంబర్ 30తో ముగియనుండటంతో కేంద్రం ఆ గడువును మరో ఆరు నెలల పాటు పొడిగించింది.మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి వలస వచ్చిన వారు కూడా కారణమై ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ఆధారంగా మయన్మార్ వాసులను లెక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది కేంద్ర హోంశాఖ.మణిపూర్‌తో పాటు మిజోరాంలో కూడా ఈ వలసదారులను లెక్కించమని కోరిన మిజోరాం దానిని తిరస్కరించింది. అలా చేస్తే అక్కడి వారిపై వివక్ష చూపించినట్లవుతుందని మిజోరాం అభిప్రాయపడింది.మే 29న కేంద్ర హోంశాఖ అక్రమ వలసదారులను బయోమెట్రిక్ ఆధారంగా గుర్తించాలని సెప్టెంబర్ 30 లోపే ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరింది. హోంశాఖ జాయింట్ సెక్రటరీ అంతకుముందు తెలిపిన వివరాల ప్రకారం మయన్మార్ వాసులు సాధారణంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తుంటారని అందుకే వారి గణన చేపట్టామన్నారు. ఎన్‌సీఆర్‌బీ(నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) వారిచే శిక్షణ తీసుకున్న ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి కూడా అల్లర్లకు మయన్మార్ వాసులే కారణమని ఇది వరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. మయన్మార్ వలసదారులు ఎక్కువగా అడవులను కొట్టి, గసగసాల సాగు, గంజాయి సాగుకి పాల్పడుతూ ఉంటారని సీఎం బైరెన్ సింగ్ ప్రకటించారు.

## ఎలాంటి అవకతవకలు జరగలేదు

(మొదటి పేజి (తరువాయి)

తెలిపింది. 258 పేపర్లు అదనంగా వచ్చాయన్న ఆరోపణలపై ఈ మేరకు టీఎస్?పీఎస్సీ ఒక ప్రకటనను విడుదల చేసింది. పరీక్ష రోజు కలెక్టర్ల సమాచారం ఆధారంగా ప్రకటన ఇచ్చామని తెలంగాణ పబ్లిక్? సర్వీస్? కమిషన్? పేర్కొంది. ఇందులో 2,33,248 మంది అభ్యర్థులు పరీక్ష రాసినట్లు తెలిపామని వివరించింది. పారదర్శకత కోసం అదే విషయాన్ని మీడియాకు కూడా చెప్పడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఓఎంఆర్? స్కానింగ్?లో 2,33,506 మంది పరీక్ష రాశారని తేలిందని కమిషన్? వివరణ ఇచ్చింది. గ్రూప్?-1 ప్రిలిమ్స్? 33 జిల్లాల్లో 994 కేంద్రాల్లో నిర్వహించామని వ్యాఖ్యానించారు. అనేక జిల్లాల్లో లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారని.. అలా లక్షల్లో రాసినప్పుడు అంకెల్లో స్వల్ప మార్పులు సహజమేనని టీఎస్?పీఎస్సీ తెలిపింది. స్కానింగ్? తర్వాత తుది సంఖ్య ప్రకటించామని టీఎస్?పీఎస్సీ జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది. పరీక్ష తర్వాత కొన్ని పేపర్లు కలిపేందుకు ఆస్కారమే లేదని నొక్కి చెప్పింది. గ్రూప్?-1 ప్రిలిమ్స్? నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కమిషన్? స్పష్టం చేసింది. ఎంతో పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలమని ప్రకటనలో వివరాలు వెల్లడించింది. టీఎస్?పీఎస్సీ నిర్వహించిన గ్రూప్?-1 ప్రిలిమ్స్? పరీక్షను సింగిల్? బెంచ్? జడ్జి రద్దు చేయడం సబబేనని హైకోర్టు డివిజన్? బెంచ్? బుధవారం స్పష్టం చేసింది. మళ్లీ పరీక్షను నిర్వహించాలని కమిషన్?కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మొదటిసారి నిర్వహించినప్పుడు పేపర్? లీకేజీ కారణంగా తొలుత రద్దు చేశారు. తర్వాత నిర్వహించినప్పుడైన తగిన జాగ్రత్తు తీసుకోవాల్సిందని హైకోర్టు సింగిల్? బెంచ్? ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్? బెంచ్? సమర్థించింది.అసలు బయో మెట్రిక్?ను ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. ఒకసారి పరీక్ష రద్దైన తర్వాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోలేదని.. సింగిల్? బెంచ్? గ్రూప్?-1 ప్రిలిమ్స్? పరీక్షను రద్దు చేసింది. ఈ తీర్పుపై సవాల్? చేస్తూ తెలంగాణ పబ్లిక్? సర్వీస్? కమిషన్? హైకోర్టు డివిజన్? బెంచ్?ను ఆశ్రయించింది. సింగిల్? బెంచ్? ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ.. డివిజన్? బెంచ్? కమిషన్? అప్పీలును కొట్టేసింది.

## నేడు సీఎం వైఎస్ జగన్ విజయవాడ పర్యటన

అమరావతి,సెప్టెంబర్28 సీఎం వైఎస్ జగన్ ఈ నెల 29న విజయవాడలో పర్యటించనున్నారు. విద్యా ధరపురం స్టేడియం గ్రౌండ్‌లో వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఐదో విడత నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి వెళ్తారు. బహిరంగ సభలో ప్రసంగించి తాడేపల్లికి చేరుకుంటారు సీఎం జగన్. ఉదయం 10.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం జగన్ బయలుదేరనున్నారు. అనంతరం తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఆటో
, క్యాబ్ లు నడుపుతూ జీవనం సాగించే వారికి వైఎస్సార్ వాహన మిత్ర ప్రథకం ద్వారా ప్రభుత్వం ఏటా రూ. 10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. 2019 నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు ఈ సాయాన్ని లబ్ధిదారులకు అందజేసింది. ఇప్పుడు ఐదో విడత సాయాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసింది. సెప్టెంబర్ 29న కాకినాడలో జరిగే బహిరంగ సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 10 వేలు జమచేయనున్నారు. ఈనెల 29 జరిగే ఈ కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ శ్రుతి శుక్లా పరిశీలించారు. ఇతర ఉన్నతాధికారులు కూడా హెలి ప్యాడ్, బహిరంగ సభ జరిగే ప్రదేశాల్లో ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. ఇంకా 6 రోజులే సమయం ఉండే ఉండటంతో ఎలాంటి లోటు పాటు లేకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలి రావాలని ఆ పార్టీ నాయకులు సూచించారు.

## శోభాయమానంగా గణెశ్ నిమజ్జనం

(మొదటి పేజి (తరువాయి)

నిమజ్జనం కొనసాగుతుందని చెప్పారు. నిమజ్జన సరళిని ఎప్పటికప్పుడు
పర్యవేక్షిస్తున్నామని, వినాయక నిమజ్జనం చూడడానికి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుకు తగినట్లు ఏర్పాటు చేశారు. వినాయక శోభాయాత్రను సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిరక్షిస్తున్నారు. గణనాథులను త్వరగా నిమజ్జనం అయ్యేలా చూడడంలో పోలీసులు, భద్రతా బలగాలు కృషి చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. మొత్తంగా గరంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వేలాదిగా గణెశుని విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చా. గణెశ్ నిమజ్జనం సందర్భంగా యువత డ్యాన్సులతో అదరగొట్టారు. అయితే భక్తులతో పాటు పోలీసులు కూడా కాలు కదిపారు. గణెశ్ నిమజ్జనం సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో పాల్గొన్న పలువురు పోలీసులు ఎంతో ఉత్సాహంతో భక్తులతో కలిసి డ్యాన్సులు చేశారు. ఓ కానిస్టేబుల్ డివైడర్‌పై నిలబడి డీజే సాంగ్స్‌కు స్టెప్పులు వేశారు. గణెశ్ నిమజ్జనోత్సవంలో ఆ కానిస్టేబుల్ డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కానిస్టేబుల్ డ్యాన్సుకు అక్కడి జనం ఫిదా అయ్యారు. మరికొందరు పోలీసు అధికారులు కూడా భక్తులతో కలిసి స్టెప్పులు వేస్తూ ఎంజాయ్ చేశారు. నిత్యం భద్రతా చర్యలో నిమగ్నమయ్యే పోలీసులు ఇలా స్టెప్పులు వేయడంపై భక్తులు ఆనందం వ్యక్తం చేసారు. మరోవైపు.. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి అయ్యింది. వేలాది మంది భక్తుల నినాదాల మధ్య బడా గణెశ్ గంగమ్మ ఒడికి చేరుకున్నారు. జై భోలో గణెష్ మహారాజ్‌కి జై అంటూ భక్తుల నినాదాల మధ్య గణపయ్య గంగమ్మ ఒడికి చేరుకున్నారు. క్రేన్ నెంబర్- 4 వద్ద చివరి పూజలు అందుకున్న తర్వాత సరిగ్గా మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో బడా గణెష్ హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం అయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో క్రేన్ నెంబర్-4 వద్దకు మహాగణపతి రాగానే గంటపాటు వెల్డింగ్ పనుల అనంతరం గణనాథుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇసుకేస్తే రాలనంతగా జనం క్రేన్‌నెంబర్-4 వద్దకు చేరుకున్నారు. బై బై గణెషా అంటూ ఘనంగా బొజ్జ గణపయ్యకు వీడ్కోలు పలికారు. గణెష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు భక్తజనసంద్రంగా మారిపోయాయి. మహాగణపతి నిమజ్జనానికి రెండు భారీ క్రేన్లను ఉపయోగించారు.ఆ తరువాత మిగిలిన గణనాథుల నిమజ్జనం కార్యక్రమం కొనసాగుతోంది. గణనాథుడి నామస్మరణతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. చార్మినార్ వద్ద గణనాథుల శోభాయాత్రతో సందడి వాతావరణం నెలకొంది. చార్మినార్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు భారీగా గణనాథులు తరలివెళ్లారు. గణెశ్ విగ్రహాలను చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. చార్మినార్ మీదుగా బాలాపూర్ గణెశుడు తరలివెళ్లాడు. బాలాపూర్ గణెషుడిని అనుసరిస్తూ వందలాది వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వెళ్ళాయి. మరోవైపు చార్మినార్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు.

# వంద పడకల ఆసుపత్రి పై చిన్న చూపు - పైరవీలకు ప్రాధాన్యత

## - కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి

కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ముప్పై పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని గత పదిహేనేళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ పైరవీలకు ప్రాధాన్యత ఇస్తున్న వారికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం విడ్డూరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి విమర్శించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవసరముండి పోరాటం చేస్తున్న దోమకొండకు కాకుండా బిచ్కుంద కు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పాత తాలూకా కేంద్రమైన దోమకొండలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే 110 గ్రామాలకు వైద్య సహాయం అందుతుందన్నారు. దోమకొండ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మారుతుందని టిఆర్ఎస్ నాయకులు మండల ప్రజలను మభ్యపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ దోమకొండలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానం చేశారన్నారు. గత కొన్ని నెలల క్రితం ఇదే జిల్లాలో పిట్లంలో డిగ్రీ కళాశాల మంజూరు అయిందన్నారు. డిగ్రీ కళాశాల కోసం కాంగ్రెస్ పార్టీ మరియు విద్యార్థులు ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రభుత్వంలో గాని



టిఆర్ఎస్ నాయకుల్లో గాని చలనం లేదని విమర్శించారు. అసైన్డ్ భూములకు బ్యాంకులు రుణాలు ఇవ్వక రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అసైన్డ్ భూముల రైతులకు రుణాలు ఇవ్వవద్దని ప్రభుత్వం అనధికార ఉత్తర్వులు జారీ చేసిందని విమర్శించారు. భవిష్యత్తులో ప్రభుత్వం పేదల భూములను కబ్జా చేసేందుకే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని స్వామి తెలిపారు. 99,999 లోపు రుణ గ్రహీత రైతులకు బ్యాంకుల్లో పూర్తిస్థాయిలో డబ్బులు రాక బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు రుణ గ్రహీత రైతులకు వెంటనే బ్యాంకుల్లో డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు ఉన్న వారికే గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని ప్రభుత్వం చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత తొమ్మిదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు అలాంటప్పుడు గృహలక్ష్మికి రేషన్ కార్డుల జిరాక్స్ ను పొందుపరచాలని అడగడం అవివేకమని విమర్శించారు. బిఆర్ఎస్ కార్యకర్తలకి బీసీ బందు ,దళిత బంధువు మంజూరు చేస్తూ ఆయా కులాలలో చిచ్చు పెట్టిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ వి అబద్ధాల హామీలు, అర్థంపర్థం లేని ప్రభుత్వ హామీలను ప్రజలు ఇక నమ్మరని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ దుకాణం బంధు కాక తప్పదని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలకు ఓటర్లు జై కొట్టి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అబ్రబోయిన స్వామి ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగారపు రాములు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షహీద్ భగత్ సింగ్ 116వ జయంతి...

### - షహీద్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

### - బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు - వడ్ల సాయికృష్ణ....



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- షహీద్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం అని బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (బి డి ఎస్ ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల సాయి కృష్ణ , షహీద్ భగత్ సింగ్116వ జయంతిని పురస్కరించుకొని నిజాంసాగర్ చౌరస్తా నుండి దేవునిపల్లి వరకు ర్యాలీ గ వెళ్ళి ,కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి గ్రామంలో గల షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది .ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ" స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర ఎనలేనిదని భారత స్వతంత్ర ఉద్యమంలో "సోషలిజం" నినాదంతో భగత్ సింగ్ ఎంతో మంది యువతను కదిలించార ని, అదే స్ఫూర్తితో బిడిఎస్ఎఫ్ భగత్ సింగ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని "ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన మహిళా సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, బిడిఎస్ఎఫ్ కామారెడ్డి పట్టణ నాయకులు రాజు, శంకర్ ,ధనంజయ్, విక్రమ్, సాజిద్, రేవంత్, వెంకటేష్, శ్యాం నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బుయ్యని సోదరుల రాకతో బలపడిన కాంగ్రెస్...





వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 జనవాహిని ప్రతినిధి :- ప్రముఖ వ్యాపారవేత్త బుయ్యని శ్రీనివాసరెడ్డి తో పాటు ఆయన సోదరుడు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు దీంతో కాంగ్రెస్ పార్టీ గతం కంటే మరింత బలపడింది. టిఆర్ఆర్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డితోపాటు వారి తమ్ముడు బుయ్యని సతీష్ రెడ్డి కలిశారు. వారితోపాటు డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీమ్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, కులకచర్ల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి గూడ వద్ద గుర్తు తెలియని శవం..



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 జనవాహిని ప్రతినిధి :- ఫోటో లో కనబడిన వ్యక్తి శవం %ఖవీ చీశీ%.115/11 వద్ద కొత్త గడి - కామారెడ్డిగూడ మధ్యలో గల రైల్వే పట్టల ప్రక్కన మట్టి త్రొవ్వలో లభించినది,ఈ విషయమై వికారాబాద్ ఎస్పీ ఒక ప్రకటనలో తెలియ జేశారు.అతనివద్ద ఎటువంటి ఆధారాలు కానీ,ఐడీ కార్డ్స్ కానీ లభించలేదు,మృతుడు ఎరుపు రంగు %ు% షర్టు,రేడీ మేట్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.ఇట్టి ఫోటో లోని వ్యక్తిని గుర్తిం యెడల, %ూచీ. చీశీ%. 8466938351, 9989355134 లకు సంప్రదించగలరు

# గంప గోవర్ధన్ ను కలిసిన జంగమసోదరులు..



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా జంగమ సమాజం సభ్యులు కామారెడ్డి జిల్లా శాసనసభ సభ్యులు మరియు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాకేంద్రంలో జిల్లా జంగమ సమాజ భవనం ఏర్పాటుకై స్థలాన్ని కేటాయించవలసిందిగా వినతి పత్రం అందించడం జరిగింది.ఇందుకు గాను వారు పెద్ద మనసుతో స్పందించి అతి త్వరలో స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేయడం జరిగింది కావున ఎమ్మెల్యే కు జిల్లా జంగమ సమాజం సభ్యులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో జిల్లా జంగమ సమాజ సభ్యులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు జంగం ప్రభాకర్ స్వామి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం స్వామి కోశాధికారి జంగం శశిధర్ స్వామిఉద్యోగుల బీసీ వెల్ఫేర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ మహిళామణులు విమల,జయంతి,కళ్యాణి,శివలీలఅదేవిధంగా కార్యవర్గ సభ్యులు సలహాదారులు అందరూ పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- మైనార్టీ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్ లో గురువారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ మహిళలు భర్తకు చేదోడు వాదోడుగా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో భరోసా పథకం కింద కుట్టుమిషన్లను ఇస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. మైనారిటీలు అన్ని వర్గాల ప్రజలతో చదువులో రాణించాలని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. వీటి ద్వారా మైనార్టీ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పై ఏడాదికి రూ.1.25 లక్షలు ఖర్చు చేసి పౌష్టికాహారం, దుస్తులు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. పేద మైనార్టీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి రూ. 20 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. మైనార్టీ యువతులకు షాదీ ముబారక్ పథకం కింద ప్రభుత్వం రూ.1,116 ఆర్థిక సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మసీదులు, ఈదుగాల అభివృద్ధికి రూ. కోటి పది లక్షల రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ ఇంతియా ఇసాక్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందుప్రియా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు రాజకీయంగా ఎదగాలి

### - జిల్లా అధ్యక్షులు సాప శ్రీనివాస్



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- క్రైస్తవులు రాజకీయంగా ఎదగాలని పాస్టర్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శ్రీనివాస్ అన్నాడు. కామారెడ్డి జిల్లా పాస్టర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం రోజు హొరెబు ప్రార్థన మందిరం అశోక్ నగర్, లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గ పాస్టర్స్ కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశమై క్రైస్తవులు రాజకీయ ఎదుగుదల గురించి చర్చించారు. రాబోయే రోజుల్లో దీని విషయమై కార్యాచరణ ప్రకటిస్తామని ఏకగ్రీవంగా తీర్మనము చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో క్రైస్తవులపై, దాడులు జరుగుచున్నవని మరియు అనేక సమస్యలు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు క్రైస్తవులకు చేరుటకు జాప్యం జరుగుతుందని అన్నారు.క్రైస్తవులకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కార్యవర్గం ఉపాధ్యక్షుడు హొసన్న, ప్రశాంత్, కార్యదర్శి పాల్ సుధాకర్, కోశాధికారి జ్ఞానేందర్, జాన్ రత్నాకర్, శైలేష్, సంజీవ్ స్వామెల్ , సలహాదారులు బి . కృపాకర్, లీగల్ అడ్వైజర్ స్టీవెన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గూటికి చేరుకున్న ఎల్లారం సర్పంచ్



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామ సర్పంచ్ మల్లయ్య గురువారం ఎల్లారెడ్డి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో తిరిగి గులాబీ గుటికి చేరుకున్నారు, ఎమ్మెల్యే సురేందర్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాను ఎప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని, ఎమ్మెల్యే సురేందర్ అన్న నాయకత్వంలోని పనిచేస్తానన్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, డిసిఎంఎస్ డైరెక్టర్ కపిల్ రెడ్డి,శ్రీను నాయక్ తదితరులు, ఉన్నారు.

# కామారెడ్డి పట్టణంలో వైభవంగా గణేష్ శోభయాత్ర..

### - షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా శోబయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం..



కామారెడ్డి సెప్టెంబర్ 28 జనవాహిణి :- గత 23 సంవత్సరాల నుండి అన్నదానం చేస్తున్న షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా దాదాపు పదివేల మందికి అన్నదానం తాగునీటిని అందించారు.దేశవ్యాప్తంగా గణేష్ నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు లంబోదరుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఘనంగ వేడుకలను నిర్వహించు కున్నారు. వాడ వాడలో కొలువైన గణనాథులు మండపాల వద్ద నుండి నిమజ్జనానికి బయలుదేరాయి భజనలతో అన్నదాన కార్యక్రమాలతో భక్తులు పరవశించిపోతున్నారు. ఈ క్రమంలో వినాయకుడి మండపం వద్ద మతసామరస్యం వెల్లివిరిసింది.మనమంతా భారతీయులం, హిందూ ముస్లి భాయీ భాయీ అనే విషయాన్ని కామారెడ్డి ప్రజలు నిరూపించారు

షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేయడం మతసామరస్యానికి ప్రతీకగా మారింది. గణేష్ నవరాత్రుల తర్వాత నిమజ్జనం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా వేరే జిల్లాల నుండి వచ్చిన భక్తులందరికి అన్నదానం చేశారు. షబ్బీర్ అలీ ఫౌండేషన్ వారికి భక్తుల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గంగా జమున తెహజీబ్ సంస్కృతిని నిలబెట్టి ప్రశంసలు అందుకుంటున్నారు మనమంతా మనుషులం..మానవత్వమే మన మతం అని నిరూపించిన షబ్బీర్ అలీ ఫౌండేషన్ పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, గుడుగుల శీను, శ్రీనివాస్ యాదవ్, అమ్ముల ముకుందం, గూడెం శ్రీనివాస్ రెడ్డి, గోనె శ్రీనివాస్,కారంగుల అశోక్ రెడ్డి, ఐరేని సందీప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నయీం, కైలాస్ లక్ష్మణ్ ,పాక రవి ప్రసాద్, కిషన్ రావు పంతులు, బట్టు మోహన్, శంకర్, జమీల్, ఇర్ఫాన్, పండ్ల అనిల్, ఇంతియాజ్, సాయి రెడ్డి, ఎజాస్, అతిక్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

- గల్లీ గల్లీలో గణనాథుడి లడ్డు వేలం
- పోటీపడి లడ్డు కొనుగోలు చేసిన భక్తులు
- కొలహలంగా నిమజ్జన శోభాయాత్ర



పోలీసులకు అనేక సూచనలు చేశారు.











వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 జనవాహిని ప్రతినిధి :- చవతి నవరాత్రులు ప్రారంభమయ్యాయి అంటే చిన్న నుంచి పెద్దల వరకు రంకె లేస్తారు. ఎంతో భక్తి శ్రద్ధలతో చవితి నవరాత్రులు ప్రారంభిస్తారు వికారాబాద్ జిల్లాలో ప్రారంభమైన చవితి నవరాత్రులు గురువారంతో ముగిశాయి గత 11 రోజులుగా గల్లి గల్లీలో బొజ్జ గణపతి భక్తిశ్రద్ధలతో భక్తులు చేసిన భజన సందడితో పూజలు అందుకున్నాడు చివరి రోజున గ్రామాల్లో వీధుల్లో పట్టణాల్లో జనం తండోపతండాలుగా వచ్చి కడసారిగా గణనాథుడికి పూజలు చేసి గణనాథుడి దీవెనలు అందుకున్నారు ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాధుడి వేలంపాటలో పాల్గొని లడ్డును చేజిక్కించుకున్నారు అనంతరం గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమైంది భక్తులు భక్తి శ్రద్ధలతో వీధుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు శోభాయాత్రలో అన్న ప్రసాదాలు మిఠాయి పంచిపెట్టారు గణనాథుడి ముందు గంతులేస్తూ పాటలు పాడుతూ కోలాటాలు నిర్వహిస్తూ భజనలు చేస్తూ కడసారి గణనాథుడిని గల్లి నుంచి సాగనంపారు ప్రభుత్వ అధికారులు ఏర్పాటుచేసిన చెరువుల దగ్గర గణనాథుడిని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమాల్లో అధికార యంత్రాంగం తో పాటు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తును సమీక్షిస్తూ

# వికారాబాద్ జిల్లా పై బి ఆర్ఎస్ అగ్ర నేతల గురి...!!

- అభివృద్ధి మంత్రంతో ప్రజల ముందుకు...
- పక్క ప్రణాళికతో ఎన్నికల వ్యూహం
- నోటిఫికేషన్ కంటే ముందే జిల్లాలో ఎన్నికల ప్రచారం



అక్టోబర్ 5న వికారాబాద్ రానున్న మంత్రి కేటీఆర్ వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 జనవాహిని ప్రతినిధి :- దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరుగుతాయని ప్రచారం... మరోపక్క షెడ్యూల్ ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతాయని సంకేతాలు అందుతున్నాయి. ఏది ఏమైనా ఏ ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి ఆయా పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం అన్ని కల షెడ్యూల్ విడుదల చేస్తే సమయ భావం దృశ్య ప్రచారం కోసం సమయం దొరకకపోవచ్చునని ముందస్తు ప్రణాళికతో తాము చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచి వచ్చే ఎన్నికల్లో గెలుపొందడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు మరో పక్క తాము అధికారంలోకి వస్తే ఇది చేస్తాం... అది చేస్తామని ప్రజలకు నమ్మబలికే ప్రయత్నం మరికొన్ని పార్టీలు చేస్తున్నాయి ఏది ఏమైనా ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అన్ని పార్టీలు ప్రచారం మొదలు పెట్టాయని చెప్పవచ్చు... అందులో భాగంగానే బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరించినట్లు కనిపిస్తుంది బి ఆర్ ఎస్ అగ్ర నేతలు జిల్లా పై దృష్టి సారించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అందులో భాగంగానే తాండూర్ నియోజకవర్గంలో వారి బహిరంగ సభ జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హరీష్ రావు తో పాటు మహేందర్ రెడ్డి హాజరై వచ్చే ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గం నుంచి రెండోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు వారి అవసరాలకు అనుగుణంగానే దాదాపు 50 కోట్ల అంచనా వ్యాయామంతో తాండూరులో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి ఇదిలా ఉంటే అక్టోబర్ 5వ తేదీన రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి తారక రామారావు వికారాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు ఈ విషయమై వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు చాలాకాలం తర్వాత రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి తారక రామారావు వికారాబాద్ రావడం వల్ల జిల్లాకు భారీగా నిధుల వరద వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది అలాగే వికారాబాద్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయి వారందరినీ ఏకతాటిపై తేవడానికి కసరత్తు జరుగుతుంది ఇప్పటికే ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు వ్యతిరేక వర్గం అభివృద్ధి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటుంది ఇటీవల కొందరు నాయకులు కారు దిగి చేతిలో చేయి కలిపి రాజకీయ భవిష్యత్తు నిర్ణయించుకున్నారు



మరికొందరు బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనకుండా తటస్థంగా ఉన్నారు వీరి మధ్య రాజి కుదిరించడానికి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు అయితే వీరి కృషి తాండూర్ నియోజకవర్గం లో సఫలం అయింది మంత్రి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మధ్య పచ్చ గడ్డి వేస్తే మండి నంత స్థాయిలో తీవ్ర రాజకీయ విభేదాలు ఉన్నాయి ఇటీవల వారి కలయికతో తాండూరులో కొంత మేరకు విభేదాలు సర్దుమనిగాయని చెప్పవచ్చు.. విభేదాలు ముఖ్యం కాదు పార్టీ మనుగడ ముఖ్యం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూర్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వీరంతా పనిచేస్తున్నారు వీరి మధ్య విభేదాలు ఉన్నప్పుడు సులువుగా గెలుపొందవచ్చునని భావించిన కాంగ్రెస్ ఇప్పుడు డై యి లామాలో పడింది బి ఆర్ ఎస్ పార్టీని ఎదిరించడానికి ప్రజ బలమున్న అభ్యర్థి కోసం అన్వేషిస్తుంది అలాగే కొడంగల్ పరిగి నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ అగ్ర నేతలు త్వరలో పర్యటించనున్నట్లు తెలుస్తుంది అనేక అభివృద్ధి పనుల విషయమై ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంది ఈసారి కొడంగల్ నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీని దీటుగా ఎదుర్కోవడానికి సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కి దన్నుగా నిలవడానికి బీఆర్ఎస్ పార్టీ నడుం బిగించినట్లు తెలుస్తుంది పరిగి నియోజక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాకుండా మరో కొత్త నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థిగా వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది

ఆ అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉండవచ్చునని ప్రచారం జరుగుతుంది కానీ అది ఇంకా కొలిక్కి రాలేదు అదే జరిగితే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ మధ్య పోటీ రసవత్తంగా ఉంటుందని ప్రచారం జరుగుతుంది ప్రస్తుతం పరిగి నియోజక వర్గం నుంచి కొప్పుల మహేష్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఇటీవల ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే అప్పటి శాసనసభ ఉపాసభాపతి హరీశ్వర్ రెడ్డి మృతి చెందడంతో ఆయన సానుభూతి సిట్టింగ్ ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి ఉంటుందని భావిస్తున్నారు గత కొన్ని నీళ్లుగా తండ్రి కొడుకులు ఇద్దరు పరిగి నియోజక వర్గ ప్రజలకు అనేక సేవలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రచారం జరుగుతుంది ఏది ఏమైనా పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలను దాటుకుంటా పోయి వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ పార్టీ పాగా వేయడానికి పావులు కదుపుతుంది అందులో భాగమే రాష్ట్ర మంత్రుల పర్యటనని విశ్లేషకులు భావిస్తున్నారు పర్యటన ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూద్దాం....

# తెలంగాణ పోలీస్ దేశానికే ఆదర్శం

- ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువైన సేవలు
- శాంతి భద్రతల పరిరక్షణలో దేశంలోనే మన పోలీసులకు ప్రత్యేక గుర్తింపు










కరకగూడెంలో నూతన పోలీస్ స్టేషన్ ని సందర్శించిన రేగా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- కరకగూడెం మండల కేంద్రంలో సుమారు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న నూతన పోలీస్ స్టేషన్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి తొలిత మణుగూరు సబ్ డివిజన్ డిఎస్పి %టా.ఎ%. రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఈ. బయ్యారం సీఐ శ్రీ శివప్రసాద్ కరకగూడెం ఎస్సై శ్రీ రాజా రామ్ వారికి ఘన స్వాగతం పలికి పూల మొక్కలను అందజేయడం జరిగింది, అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో పోలీసులకు స్నేహపూరిత వాతావరణం నెలకొన్నదని దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యవస్థ లేదని అన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విజయవంతంగా అమలవుతున్నదని ఆయన పేర్కొన్నారు, రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ శాఖలు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు.

# ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ గా మంద శ్రీనివాస్ ఎన్నిక



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ రైతు సంఘం సొసైటీ అధ్యక్షునిగా మంద శ్రీనివాస్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు కున సురేష్ కార్యదర్శి జెల్ల కుమార్ కోశాధికారి బొమ్మగొని రాజ బహుదూర్ గౌడ్ ఉప కోశాధికారి ఆన్నాడి స్వరూప డైరెక్టర్లు నారాల రాజయ్య ఆన్నాడి నరసింహారెడ్డి వెంకటయ్య సులోచన బరిగెల సంపత్ లను రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికలు రామారావు పరివేక్షణ లో జరిగాయి. గెలుపొందిన వారికి ఎన్నికల అధికారి నియామక పత్రాలను అందించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మంద శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ నా యొక్క బాధ్యతను అందరి సహాయ సహకారంతో ఈ యొక్క సొసైటీని ముందుకు తీసుకెళ్తానని రైతులకు కావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించి అందుబాటులో ఉంచుతామని సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు నా ఎన్నికకు సహకరించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు కుల సంఘాల పెద్దలు గ్రామ యువకులకి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య.



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- ఇటీవల రేకొండ గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల మరణించిన సంగెం బాలయ్య, పీరాల ఐలయ్య ల కుటుంబాలను హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య లను పరామర్శించి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి, సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్, ఎంపీటీసీ కొత్తూరి సంధ్య రమేష్, ఉప సర్పంచ్ మోర ప్రవీణ్,మండల యువజన నాయకులు తాటికొండ సందీప్ రెడ్డి,నాయకులు నల్లాల రాజేందర్ రెడ్డి, పరుపటి రవి, పీరల బీరయ్య, గాయపాక రవి, కొమురయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు..

# జగన్ పాలనలో రాష్ట్రం రావణకాష్ట: గోరంట్ల



రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా జనవాహిని :- ప్రజల సమస్యలు తీర్చకుండా, అవేమీ పట్టించుకోకుండా వివిధ కుంభకోణాల ద్వారా ప్రజాసొమ్ము దోచుకోవడమే వైసీపీ ప్రభుత్వ అజెండా అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ధ్వజమెత్తారు.అరాచక పాలన చేస్తూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నరాష్ట్రంలో అరెస్ట్ లు పర్వం కొనసాగుతుంది అని,ప్రజా సమస్యలపై గలమెత్తి మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని,నేడు ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చాక జగన్ తనకి ఓటు వేసిన ప్రజలుపై జగన్ కక్ష సాధింపు చేస్తున్నాడని ఎటువంటి ఆధారాలు లేకుండా నిత్యం ప్రజల కోసం పరితపించే వ్యక్తిని జైల్లో పెట్టి వారిని మానసికంగా హింసిస్తున్నారని గోరంట్ల అన్నారు.

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని, ఏపీ ఫైబర్ నెట్ అప్పుడు తక్కువ ధరకే పేదలకు అందించారని నేడు వైసిపి ప్రభుత్వం 450 రూపాయలకు పైగా ధర పెంచారని నేడు ప్రజలను చైతన్యవంతులు చేస్తున్న చంద్రబాబు,లోకేష్,పవన్ కళ్యాణ్ ఈ ముగ్గురు త్రిమూర్తులు చూసి వైసీపీ ప్రభుత్వం భయపడి కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని గోరంట్ల అన్నారు.రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగితే రెండు లక్షల మంది ఉపాధి పొందుతారా. రూ.వందల కోట్లతో శిక్షణ నైపుణ్య కేంద్రాలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే రాజకీయ కుట్రతో తప్పుడు ఆరోపణలు చేసి చంద్రబాబుపై

అక్రమ కేసులు మోపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యకర్తలు ఎవరు భయపడిందని టీడీపీ పార్టీ వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తుందని గోరంట్ల అన్నారు.

# పుట్టిన రోజు వేడుకలకు హాజరైన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ ,బి ఆర్ ఎస్ నాయకులు చాడ వేణు - సుమలత గార్ల కూతురు చాడ లయాన్ని రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్య. వారితో కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం మాజీ ఉపాధ్యక్షులు చాడ రవీందర్ రెడ్డి, రేకొండ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు అంజయ్య,సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్ , ఎంపిటిసి కొత్తురి సంధ్య రమేష్ ,నాయకులు నల్లాల రాజేందర్ రెడ్డి, గడ్డం అనిల్ కుమార్, పరిపాటి రవీందర్ రెడ్డి,కల్వల సంతోష్, మరెడ్డి తిరుపతి రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి, కోరండ్ల సంపత్ రెడ్డి, పరిపాటి శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి వున్నారు.

# నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా నిరాహారదీక్ష చేపట్టిన బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు తూర్పుగోదావరి జిల్లా జనవాహిని :- తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరి కి నిరసనగా ఈ రోజు అనగా 28-09-2023 గురువారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలో నిరాహారదీక్ష చేపట్టిన నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషా రావు . అలాగే ఈ నిరాహార దీక్ష కార్యక్రమం లో పెరవలి మండలం క్లస్టర్ -9 లో గల గ్రామ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లతో ఓటర్ వెరిఫికేషన్ మరియు కుటుంబ సాధికార సారధుల నియామకం చేపట్టి నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు బూపతిరాజు రవివర్మ , పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), పెరవలి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి , పెరవలి ఎంపీటీసీ సభ్యురాలు రాపాక ప్రమీల రాణి , రాజమండ్రి పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ బొడ్డు రామాంజనేయులు , పెరవలి మండల క్లస్టర్ ఇన్ ఛార్జ్ శ్రీ నల్లాకుల వెంకటేశ్వరరావు , నల్లాకులవారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు , నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి , నిడదవోలు నియోజకవర్గ ఐ టిడిపి వింగ్ అబ్బిశెట్టి సత్తిరాజు , బర్రె దొరస్వామి మరియు నిడదవోలు నియోజవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువత , అభిమానులు . ఇట్లు , తెలుగుదేశం పార్టీ కార్యాలయం , నిడదవోలు నియోజకవర్గం.

# 16వ రోజు నిరాహార దీక్ష చేపట్టిన కుందుల సత్యనారాయణ



నిడదవోలు తూర్పుగోదావరి జిల్లా జనవాహిని :- జాతీయ తెలుగు దేశం పార్టీ అద్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గంలో సామూహిక నిరాహార దీక్షలు చెయ్యాలని తెలుగు దేశం పార్టీ పిలుపును

ఇచ్చిన నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కుందుల సత్యనారాయణ తో పాటు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు చిట్టూరి సునీత , అక్కిన పద్మ, నల్ల పద్మ ,కూడా ప్రతిరోజు నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు.

# రోడ్ల పనులను వేగవంతం చేయండి

## ..ఎంఎల్ఏ గ్రంధి శ్రీనివాస్



భీమవరం పశ్చిమగోదావరి జిల్లా జనవాహిని :- భీమవరం నియోజకవర్గ పరిధిలోప్రస్తుతం జరుగుతున్న రోడ్ల పనులనువేగవంతం చేయాలని ఎంఎల్ఏ గంది శ్రీనివాస్ ఆర్ అండ్ బి శాఖాధికారులనుఆదేశించారు. ఈ. మేర గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలోఇఇ లోకేశ్వరరావు,డిఇ రామరాజులు పాల్గొన్నారు.

# వేలివెన్ను గణపతి ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ భరత్



నిడదవోలు తూర్పుగోదావరి జిల్లా సెప్టెంబరు 28 జనవాహిని :- ఉండ్రాజ వరం మండలం వేలివెన్ను గ్రామంలో 65 సంవత్సరాల చరిత్రకల్గిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్, నిడదవోలు ఎమ్మెల్యే జీ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం స్వామివారిని దర్శిం చుకున్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ శ్రీలక్ష్మీ గణపతిని చాలా విశేషంగా భక్తులు ఆరాధిస్తారని, అటువంటి స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధి కారంలోకి రావాలని భగవంతుని కోరినట్టు చెప్పారు. అలాగే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందా లని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండేలా కటాక్షించమని శ్రీలక్ష్మీ గణపతిని ప్రార్థించానని చెప్పారు.

# నారా భువనశ్వరి ని వన్ టూ వన్ మీటింగ్ లో కలసి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి చర్చించినకుందుల వీర వెంకట సత్యనారాయణ



రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా జనవాహిని :- రాజమండ్రిలో నారా భువనశ్వరి ని వన్ టూ వన్ మీటింగ్ లో కలసి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి చర్చించిన నిడదవోలు నియోజక వర్గ టీడీపీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ,చంద్రబాబు నాయుడు ఇబ్బంది పడుతున్నా కానీ,ధైర్యంగా నే ఉన్నారని ఈ విషయం కార్యకర్తలు ప్రజలు కు కూడా తెలియ పరచి అందరూ కూడా దైర్యంగా ఉండాలని నారా భువనేశ్వరి సూచించారు. ఆయన ఈ పరిస్థులలో కూడా ప్రజల గురించి రాష్ట్రం గురించి రాష్ట్ర పరిస్థితుల గరించి ఆలోచిస్తున్నారని తెలియజేశారు. బాబుతో మేము అంటూ అందరూ ధైర్యంగా ఉంటూ శాంతి యుతంగా నిరసనలు తెలియజేయాలని సూచించారు.

# కాటకోటేశ్వరం గ్రామంలో రూ" 25.00 లక్షలు రూపాయలతో డా.వై.యస్.ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. జి శ్రీనివాస్ నాయుడు




నిడదవోలు తూర్పు గోదావరి జిల్లా జనవాహిని :- నిడదవోలు మండలం కాటకోటేశ్వరం గ్రామంలో రూ" 25.00 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన డా.వై.యస్.ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మరింతగా వైద్యసేవలు అందుబాటులో తీసుకువచ్చేందుకు డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అన్నారు.ఎమ్మెల్యే తో పాటు గ్రామ ఎంపిటిసి, నిడదవోలు మండలం అధ్యక్షులు జిల్లా సమైక్య అధ్యక్షురాలు, గ్రామ సొసైటి అధ్యక్షులు, గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు మరియు నిడదవోలు మండల ఈ .ఎంపిపి, సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది, ఉమకరమిల్లి గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, ఉనాకరమిల్లి గ్రామ సర్పంచ్, గృహసారదలు,మండల గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమండ్రి రూరల్ మండలం, పిడింగొయ్యి గ్రామంలో మొక్కలను నాటిన చందన



రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా జనవాహిని :- రాజమండ్రి రూరల్, పిడింగొయ్యి గ్రామంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత సౌజన్యంతో కవలగొయ్యి నుండి పిడింగొయ్యి గ్రామం వరకు రోడ్ ఇరుపక్కల మొక్కలను నాటిన రూరల్ కోఆర్డినేటర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్.డాక్టర్ పద్మలత మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు తలపెట్టిన ఈ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన ఆగింది అని, అది ఈ రోజున మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ చేతుల మీదుగా చెయ్యడం చాలా ఆనందంగా వుందని తెలిపారు.చందన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీదా వుందిఅని మనం పీల్చే గాలి మొక్కల ద్వారానే మనకి అందుతుంది అని, కనుక ప్రతీ మనిషి మొక్కలను పెంచాలి అని, అలాగే

ఈ రోజున నాటిన మొక్కలను మనమే పరిరక్షించుకోవాలనీ చందన తెలిపారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట గ్రామం వ్యవసాయ త్రిసభ్య కమిటీ సభ్యులు బొప్పన సుబ్బారావు, గ్రామ కన్వీనర్ పడాల రాఘవ రెడ్డి, బూడిద శరత్ గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత..



విజయవాడ జనవాహిని :- విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని రాష్ట్ర హోంమం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత గురువారం దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో హోంమంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు,ఈఓ భ్రమరంభ అమ్మవారి తీర్థ ప్రసాదం పట్టు వస్త్రాలను అందజేశారు. ఆలయ మర్యాదలతో హోంమంత్రికి ఘన స్వాగతం పలికారు. హోం మంత్రితో పాటు కొవ్వూరు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు, పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్, నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్ర్యమంలో విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శైలజా రెడ్డి, బెల్లం దుర్గ పాల్గోన్నారు.

# సంపాదకీయం

## సమాంతర పాలనతో వ్యవస్థల భ్రష్టు !



వ్యవస్థలను భ్రష్టు పట్టించడం ద్వారా ఎన్నికల్లో ఎలా గెలవ వచ్చో పాలక పార్టీలు బాగా వంటబట్టించు కున్నాయి. అందుకు అనుగుణంగా రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తమకు అనుకూలంగా కొత్త వ్యవస్థలను సృష్టిస్తున్నాయి. గతంలో టిడిపి అధికారంలో ఉండగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారానే కార్యక్రమాలను అమలు చేశారు. ఈ కమిటీలను విమర్శించిన వైసిపి అధికారంలోకి రాగానే వాటి స్థానంలో గ్రామ సచివాలయం అంటూ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి, సెక్రటీరలను నియమిం చింది. ఈ రెండు పద్దతులు కూడా పంచాయితీ వ్యవస్థను మింగేశాయి. పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని గ్రామస్థాయిలో తమకు అనుకూలంగా వ్యవహారాలను నడుపుతూ వచ్చారు. దీంతో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఉత్సవ విగ్రహాల్లాగా మారారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు విఎవో, విఆర్‌ఎ వ్యవస్థలను తీసి అవతల పడేశారు. ఎన్టీఆర్ హయాంలో గ్రామీణ వ్యవస్థకు పట్టుకొమ్మగా ఉన్న పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. దానికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకోవడంతో ఇప్పటికీ రెవెన్యూ వ్యవస్థను కోలుకోకుండా చేశారు. నిజానికి ఇదంతా మంచి చేశామని అనుకుంటున్నారు. దీనివెనక పెద్ద స్వార్థం దాగివుందన్నది నిజం. ఎందుకంటే గ్రామస్థాయిలో కార్యక్రమాలను సిఎం స్థాయిలో అమలు చేయాలన్న స్వార్థ లక్ష్యంతోనే సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చారు. ఇది కాదనలేని నిజం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, నిర్వహణపైన, రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలోనూ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు. పాలకుల తీరుతెన్నులను కాగ్ ఉన్నదివున్నట్లుగా వెల్లడించింది. సామాన్యులకు ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో అందించడంలో సచివాలయ వ్యవస్థ పాత్ర పోషిస్తున్నదని చెప్పుకుంటున్నా..రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చేలా ఉంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను అందించింది. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పౌరులను భాగస్వామ్యం చేయడం, పౌరులకు పాలనను చేరువ చేయడం స్థానిక స్వపరి పాలన ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ఎక్కడా వార్డు కమిటీలను ఏర్పాటు చేయనే లేదు. ఇక పౌరులను భాగస్వామ్యం చేసే పరిస్థితి అస్సలు లేదు. ఇవి రెండూ చేపట్టకుండా వార్డు స్థాయిలో సచివాలయాల వ్యవస్థ రూపుదిద్దుకోవడం స్థానిక స్వపరిపాలనకు ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చడమే. వార్డు కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీలు, ఏరియా సభలతో వార్డు సచివాలయాలను అనుసంధానం చేస్తేనే స్వపరిపాలన సాధ్యమవుతుంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, ఆంధప్రదేశ్ పురపాలక చట్టాల్లోని నిబంధనలకు అనుగుణంగా పాలన నడవాల్సి ఉండగా సచివాలయ వ్యవస్థ దెబ్బతీస్తోంది. ప్రజాస్వామ్యం లో ప్రభుత్వాలు మారినా... ప్రజలకు సేవ చేసే విషయంలో పోటీపడి, ప్రజాధనానికి నష్టం కలగకుండా చేయాల్సిన బృహత్తర కర్తవ్యం పాలకులది. ఆ స్ఫూర్తిని ప్రభుత్వాలు మంటగలిపితే... కలిగే అనర్థాలకు సచివాలయ వ్యవస్థ అద్దం పడుతుంది. అప్పట్లో జన్మభూమి కమిటీలు నిర్వహించిన పాత్రనే ఇప్పుడు సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తోంది. భారత రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నిర్వహించేందుకు పట్టణ, స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చింది. వాటిలో 13 విధులను పూర్తిగాను, మూడు విధులను పాక్షికంగానూ నగర పాలక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఇక పురపాలక,నగర పంచాయతీల విషయానికి వస్తే ఏడు విధులను పూర్తిగాను, ఐదు విధులను పాక్షికంగానూ అప్పగించింది. వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థను 2019 జులై నుంచి నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు,
నగర పంచాయతీల్లో రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరపడం లేదు. ఎక్కువ స్థానిక సంస్థలు ఎన్నికైన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా రాష్ట్రప్రభుత్వ కనుసన్నల్లో... ప్రత్యేక అధికారుల పాలనలోనే మగ్గుతున్నాయి. నిజానికి పంచాయితీ వ్యవస్థను ఏర్పాటు చేసిందే... గ్రామాల ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం. దానిని నిర్వీర్యం చేసి,సొంతంగా..సమాంతర వ్యవస్థలను సృష్టించి ఓట్లవేట మొదలు పెట్టడం చూస్తున్నాం. వీరికి గ్రామాల అభివృద్ధి లక్ష్యం అయివుంటే ఈ పాటికి కనీసం పాతికశాతం ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవి. కానీ అలా జరగడం లేదు. అంటే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు కొత్త సమస్యలు ఎదుర్కొం టున్నారు. ప్రజల సమాచారం దుర్వినియోగం అవుతోందని, ఎవరికో దీనిని అప్పగిస్తున్నారని ఇటీవల జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. దీనికి సమాధానం చెప్పకుండా విమర్శలకు దిగారు..అంటే తమ లక్ష్యానికి అడ్డుగా వస్తున్నారని వారు భావిస్తున్నారు. తాజాగా ఇప్పుడు కాగ్ ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనికైనా సమాధానం చెప్పుకోవాలి. ఈ క్రమంలో పంచాయితీలకు రావాల్సిన నిధులను కేంద్రప్రభుత్వం మెడలు వంచి నిధులు రాబట్టలేకపోతున్నారు.

# సింగరేణి కార్మికులకు 32శాతం వాటా

### దసరా కానుకగా ఇవ్వడంపై సర్వత్రా హర్షం - ఆనందం వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాలు

గోదావరిఖని,సెప్టెంబర్28 సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా కానుకగా సీఎం కేసీఆర్ లాభాల వాటా ఇవ్వాలని నిర్ణయించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన లాభాలపై 32 శాతం వాటా ఇచ్చేందుకు సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఎన్నడూలేనివిధంగా లాభాల వాటా రావడంతో కార్మికలోకం ఆనందంలో మునిగితేలింది. సింగరేణి బొగ్గు కార్మికులపై కేసీఆర్‌కు వున్న అమిత ప్రేమను మరోసారి చాటుకున్నారని సింగరేణి గుర్తింపు టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు.

2022-23లో సంస్థ 2222కోట్ల రికార్డుస్థాయిలో లాభాలను ఆర్జించింది. అందులో 700 కోట్లను కార్మికులకు దసరా ముందుగా చెల్లిస్తామని సీఎం రెండు నెలల క్రితం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గతంలోని 30 శాతానికి మించి కార్మికులకు 700 కోట్లకు పైగా లాభాల వాటా వచ్చేలా 32శాతం వాటాను 711కోట్లను ప్రకటించారు. ఇటీవలనే కార్మికులకు 11వ వేతన ఒప్పందానికి సంబంధించి 23 నెలల బకాయిలు దాదాపు 1450 కోట్లను చెల్లించారు. అక్టోబర్ 23న దసరా ఉండడంతో ముందుగానే లాభాల్లో వాటాను చెల్లించే విధంగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కార్మికులకు 32శాతం వాటా 711కోట్లను కేసీఆర్ ప్రకటించడంపై కార్మిక సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ కార్మికులకు 32శాతం లాభాల వాటా ప్రకటించి కార్మిక పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. కార్మికుల త్యాగాలను గుర్తించి గతంలో కంటే 2శాతాన్ని పెంచి అంటే 32శాతం లాభాల వాటాను ప్రకటించడం హర్షణీయ మన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ బొగ్గు కార్మికులకు ఏలాంటి కష్టం రాకుండా చూసు కుంటున్నారని, అనేక హక్కులు అమలు చేస్తూ గుండెల్లో పెట్టుకున్నాడని కొనియాడారు. అలాంటి సీఎం కేసీఆర్‌కు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. లాభాల్లో 32శాతం వాటాకు కృషి చేసిన గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలకు ధన్యవా దాలు తెలిపారు. 32శాతం వాటా ప్రకటించడంతో కష్టానికి తగ్గ ఫలితం లభించింది. గతేదాది కంటే ఈ సారి 2శాతం అదనంగా పెంచి 32శాతం వాటా ప్రకటించడం హర్షణీయం. గతంలో ఏ ప్రభుత్వం కార్మికుల శ్రమను పట్టించుకోలేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ కార్మికులను అక్కున చేర్చుకున్నారు. మేమం తా కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో పోరాడితే తప్పితే లాభాలా వాటా ఇచ్చేవారు కాదు. అలాంటిది స్వరాష్ట్రంలో రాష్ట్ర సీఎం కేసీఆర్ అడుగకుండానే 32శాతం వాటా ప్రకటించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి సందర్భంలోనూ కార్మికులకు ప్రయోజనం కలిగేలా నిర్ణయం తీసుకుంటున్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ, సింగరేణిని కాపాడుతున్నారు.గడిచిన పదేళ్లుగా 16శాతం ఉన్న లాభాల వాటాను 32శాతానికి పెంచి ఇవ్వడం కేసీఆర్‌కు కార్మికులపై ఉన్న ప్రేమను తెలుపుతున్నది.ఉద్యమ సమయంలో కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన మాటను ఒక్కొక్కటి నెరవేరుస్తూ సంస్థ పురోభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గత పాలకులు సింగరేణి సంస్థను మూసివేసేందుకు కుట్ర పన్ని వారసత్వ ఉద్యోగాలు రద్దు చేశారు. కానీ, సీఎం కేసీఆర్ మాత్రం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





# కెసిఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీని నమ్మితే అథోగతే - మంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు

వరంగల్,సెప్టెంబర్28 ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని మంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వారెంటీ అయిపోయిందని, దానిని చెట్టబుట్టలో వేశారని అన్నారు. వారు చెప్పే గ్యారెంటీ పథకాలన్నీ వారెంటీ లేకుండా పోయాయని అన్నారు. గతంలోనే వారికి ఎక్స్పైరీ అయ్యిందన్నారు. మాయమాటలతో వస్తున్న కాంగ్రెస్ నేతలపై తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండకపోతే మోసపోవడం ఖాయమని ఎర్రబెల్లి అన్నారు. కాంగ్రెస్ తన 65 ఏళ్ల కాలంలో నీళ్లు, కరెంటు, పింఛన్లు ఇవ్వలేకపోయిందని, పేదలకు ఏ రూపం లోనూ సహాయం చేయలేదన్నారు. పనిచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలుత వచ్చేది రైతులు కరెంటు కష్టాలు అన్నారు. అలాగే ఆరునెలలకో సిఎం మారడం ఖాయమన్నారు. ఏదో ఒకటి చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నా రంటూ ప్రజలను హెచ్చరించారు. తెలంగాణ వచ్చాక రైతులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో గొప్ప ఆలోచనలు చేశారని,అందుకు
అనుగుణంగా పథకాలు అమలు చేశారని అన్నారు. స్వాతంత్య్రం వచ్చిన 75 ఏళ్ల దేశ చరిత్రలో రైతుల ఖాతాల్లో 73 వేల కోట్ల రూపాయలు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చెప్పారు. రైతు బీమా కింద చనిపోయిన రైతు కుటుంబానికి రూ.5 లక్షలు అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. జనాన్ని గందరగోళానికి గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని అన్నారు. ఆ పార్టీ గ్యారంటీలు ఇస్తే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లో 4,000 పింఛన్లు ఇవ్వడం లేదని, కానీ తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.4,000 పింఛన్లు ఇస్తామంటూ ఈ వాగ్ధానాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని పిలుపునిచ్చారు.అర్హులందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరుచేస్తామని అన్నారు. పాత ఇండ్లపై ఎవరైనా బిల్లులు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఇండ్ల మంజూరు లేదా ఇండ్ల కోసం పైరవీలు చేసే వారికి ఒక్క రూపాయి లంచం ఇచ్చినా వారి ఇంటిని వెనక్కి తీసుకుంటామని స్పష్టం చేశారు. గృహలక్ష్మి పేరుతో ఇండ్లను ఆడబిడ్డ పేరుమీద ఇవ్వాలని సీఎం కేసీఆర్ సూచించారని తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.
3 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు. నియోజక వర్గానికి మూడు వేల ఇండ్ల చొప్పున మంజూరుచేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదోళ్ల ఇండ్ల పేరిట బిల్లులు మింగేశారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయినప్పటికీ పేదవారు ఇంకా పేదవారిగానే ఎందుకు ఉంటున్నారని అన్నారు.



# చంద్రబాబు అరెస్ట్పై వైసిపిలో వ్యతిరేకత

### అయినా పట్టించుకోని సిఎం జగన్ - ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు

నెల్లూరు,సెప్టెంబర్28): చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను వైసీపీలో మెజార్టీ వర్గం వ్యతిరేకిస్తోందని ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రాజకీయంగా నష్టపోతామని వైసీపీ నేతలే అంటున్నారని... వైసీపీ సానుభూతిపరుడైన ఓ పారిశ్రామికవేత్త ప్రశాంత్ కిషోర్ కు ఫోన్ చేసి చంద్రబాబు అరెస్ట్ పై ఆరా తీశారన్నారు. వైసీపీకి జరగాల్సిన నష్టం జరిగిపోయిందని ప్రశాంత్ కిషోర్ చెప్పారని.. లోకేష్‌ని అరెస్ట్ చేస్తే వైసీపీకి మరింత నష్టమని ప్రశాంత్ కిషోర్ అన్నారని కోటంరెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్‌పై కేసులు పెట్టవద్దని ప్రశాంత్ కిషోర్ చెప్పారని కోటంరెడ్డి ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ను అరెస్ట్ చేయడం సరైన పద్దతి కాదని.. బాబును అరెస్ట్ చేయాలనే పనికిమాలిన సలహాలు ప్రశాంత్ కిషోర్ ఇవ్వరని కోటంరెడ్డి స్పష్టం చేశారు. వైసీపీలో పరిస్థితి బాగోలేదు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అన్నీ చేసినా గెలవలేకపోయిందని గుర్తు చేశారు. అభివృద్ధి లేదు.. ఉద్యోగాలు లేవు, వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఓ చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకుంటున్నారన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని.. జగన్ ప్రశాంత్ కిషోర్ మాట వినలేదని ఆ పారిశ్రామికవేత్త తనతో చెప్పారన్నారు. చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని అందరికీ అర్థమవుతోందన్నారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసినప్పటి నుండి ఆయన యాక్టివ్ గా ఉన్నారు. నెల్లూరులోని ఇతర టీడీపీ నేతల కన్నా ఎక్కువగా ఆందోళనలు చేస్తున్నారు. మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ వైసీపీకి ఎంత నష్టం కలిగిస్తుందో వివరిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆయన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఆయన వైసీపీ నుంచి రావడంతో .. చంద్రబాబు అరెస్టుపై ప్రధానంగా వైసీపీలో ఏమనుకుం టున్నారో విశ్లేషిస్తున్నారు. రెండు రోజుల కిందట ఆయన రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద ఏర్పాటు చేసిన సెంటర్ల సందర్శనకు, బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా? అని సవాల్ కూడా చేశారు. మధ్యవర్తులుగా మేధావులను జయప్రకాష్ నారాయణ, జేడీ లక్ష్మినా రాయణ తీసుకురావచ్చునని, లేదా వైసీపీకి నచ్చిన వారిని తేవచ్చునని అన్నారు. దీనికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అన్ని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సెంటర్లకు మీడియాతో సహా వస్తే అక్కడే లెక్కలు తెలుస్తామన్నారు. ఈ బహిరంగ చర్చకు సాక్షి పేపరు, టీవీ వచ్చినా పర్వాలేదని తమకు అభ్యంతరం లేదని కోటంరెడ్డి స్పష్టం చేశారు.



# నేడు అనంత చతుర్దశి

### అనంత పద్మనాభ చతుర్దశి

తిరుమల,సెప్టెంబర్28 అనంత పద్మనాభ చతుర్దశి అనగా భాద్రపద శుక్ల చతుర్దశినాడు జరుపుకొనే వ్రతం అనంత చతుర్దశి వ్రతం లేదా అనంత పద్మనాభ వ్రతం. ఇది హిందూ సంప్రదాయంలో ఉన్న కామ్య వ్రతాలలో ప్రధానమైనదని వ్రత గ్రంథాలు పేర్కొంటున్నాయి. కష్టాలలో మునిగి ఉన్నప్పుడు బయటపడటానికి ఓ ఉత్తమ సాధనంగా ఈ వ్రతాన్ని భావించటం తరతరాలుగా వస్తోంది.ఎంతో పూర్వ కాలం నుంచి ఈ వ్రత ప్రస్తావన భారతావనిలో కనిపిస్తుండటం విశేషం. పాండవులు వనవాసం సమయంలో కష్టాలను అనుభవిస్తున్న ధర్మరాజు శ్రీకృష్ణుడిని వాటి నుంచి గట్టెక్కేందుకు ఏదైనా వ్రతం ఉంటే చెప్పమన్నాడు. అప్పుడు కృష్ణుడు అనంతపద్మనాభ వ్రతాన్ని భాద్రపద శుక్లచతుర్దశినాడు చేయమని చెప్పాడట. అనంతుడన్నా, అనంతపద్మ నాభస్వామి అన్నా సాక్షాత్తూ కాలమే అన్నాడు. యుగ, సంవత్సర, మాస తదితర కాలం అంతా తన స్వరూపమన్నాడు. అనంతపద్మనాభుడంటే కాల స్వరూపుడైన వైకుంఠవాసుడి అవతారమే శ్రీకృష్ణుడు. పాల కడలిలో శేషశయ్య మీద పవళించి ఉండి బొడ్డు పద్మంలో బ్రహ్మదేవుడు కూర్చొని లక్ష్మీదేవి పాదాలొత్తు తున్న ఆ దివ్య స్వరూపమే అనంతపద్మనాభుడు. ఈ వ్రతమహిమతో కృతయుగంలో సుశీల-కౌండిన్య దంపతుల సకల సంపదలు, సుఖసంతోషాలతో జీవించినట్లు పురాణాలు చెబుతున్నాయి..

### విజయవాడ వేదికగా సామాజిక

# న్యాయం కోసం మహాధర్న

విశాఖపట్టణం,సెప్టెంబర్28 సామాజిక న్యాయం కోసం విజయవాడలో ఈ నెల 29వ తేదీన జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కుల వివక్ష పోరాటం సంఘం కోరింది. కెవిపిఎస్ నాయకులు వైటి.దాస్ మాట్లాడుతూ, దళితులపై దాడులు, అత్యాచారాలు, గ్రామ బహిష్కరణలు నేటికీ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దళితులపై దాడులను తీవ్రతరం చేస్తున్నారన్నారు. మోడీ దివాలా కోరు విధానాల వల్ల దళితుల హక్కులపై తీవ్ర దాడి జరుగుతుందని తెలిపారు. దళిత హక్కుల పరి రక్షణ కోసం ఈ నెల 29న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాకు తరలిరావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి ఎంవి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను విష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేట్ పరం చేస్తూ, గిరిజనులకు, దళితులకు, బిసిలకు రిజర్వేషన్ లేకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ముఖ్యంగా ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే 41 సిఆర్‌పిసిని రద్దు చేయాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు ప్రకారం మిగులు భూమి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.
ఎస్సి, ఎస్టిలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సక్రమంగా అమలు చేయాలని, దీనిని 300 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవం, సంక్షేమం, ఉపాధి, దళితవడల అభివద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సమానత్వం, సామాజిక న్యాయమే ధ్యేయంగా చేపట్టిన ళిత రక్షణ బైక్ జాత యాత్ర ముగిసిందన్నారు.




# అత్యంత శక్తివంతమైన కార్లు ఇవి..

**కేవలం రూ. 10లక్షలలోపు ధరలోనే..**

మహీంద్రా ఎక్స్‌యూవీ300 టర్బో.. మన దేశంలో రూ. 10లక్షల లోపు ధరలో అందుబాటులో ఉన్న మోస్ట్ పవర్ ఫుల్ కారు ఇదే. దీనిలో 1.2 లీటర్ టీజీడీఐ ఇంజిన్ ఉంటుంది.ఇది 128.73బీహెచ్ పీ, 230ఎన్ఎం టార్క్ ని ఉత్పత్తి చేస్తుంది. దీని ధర రూ. 9.30లక్షలు(ఎక్స్ షోరూం) ఉంటుంది.హ్యూందాయ్ ఐ20

ఎన్-లైన్.. ఇది హ్యూందాయ్ ఐ20కి అప్ గ్రేడెడ్ వెర్షన్. దీనిలో 1.0లీటర్ టర్బో చార్జెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 118.41 బీహెచ్పీ, 172ఎన్ఎం టార్క్ ని ఉత్పత్తి చేస్తుంది. దీని ధర రూ. 9.99లక్షలు(ఎక్స్ షోరూం) ఉంటుంది.



# న్యూస్ పేపర్లలో ఆహారం తింటున్నారా?

## కేంద్ర సంస్థ హెచ్చరిక!



రోడ్డు పక్కన విక్రయించే చిరుతిళ్లు, ఆహార పదార్థాలను సాధారణంగా పాత న్యూస్ పేపర్లలో పొట్లం కట్టి ఇస్తుంటారు. ఇలా న్యూస్ పేపర్లలో ఆహారం తింటే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హెచ్చరించింది.ఆహార పదార్థాల ప్యాకింగ్, సర్వింగ్ కోసం న్యూస్ పేపర్లను ఉపయోగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని వ్యాపారులను, వినియోగదారులను కోరింది.

ఈ విషయంలో నిబంధనలను పర్యవేక్షించడానికి, అమలు చేయడానికి రాష్ట్ర ఆహార అధికారులతో ఎఫ్ఎస్ఎస్ఏఐ కలిసి పని చేస్తోంది. ఆహార పదార్థాలను ప్యాకింగ్, సర్వింగ్ చేయడానికి న్యూస్ పేపర్లను ఉపయోగించడం తక్షణమే నిలిపివేయాలని దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు, ఆహార విక్రేతలను ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమల వర్ధనరావు గట్టిగా కోరారు.

### తీవ్ర ఆరోగ్య సమస్యలు

ఆహార పదార్థాల ర్యాపింగ్, ప్యాకేజింగ్ చేయడానికి న్యూస్ పేపర్లు ఉపయోగించడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన దీనివల్ల? తలెత్తే ఆరోగ్య సమస్యలను తెలియజేశారు. న్యూస్ పేపర్లలో ఉపయోగించే ఇంక్ ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను కలిగించే బయోయాక్టివ్ పదార్థాలను కలిగి ఉంటుందని, ఇది ఆహారాన్ని కలుషితం చేసి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఎఫ్ఎస్ఎస్ఏఐ హెచ్చరించింది.

ప్రింటింగ్ ఇంక్‌లలో సీసం, ఇతర భారీ లోహాలతో సహా రసాయనాలు ఉండవచ్చని, ఇవి ఆహారంలో కలసి దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయని వివరించింది. అంతేకాకుండా బ్యాక్టీరియా, వైరస్ వంటి వ్యాధికారక క్రిములు న్యూస్ పేపర్ల ద్వారా ఆహారంలోకి ప్రవేశించి అనారోగ్యాలకు కారణమవుతాయని తెలిపింది.

### కఠిన నిబంధనలు

ఆహార పదార్థాల ప్యాకింగ్‌కి న్యూస్ పేపర్ల వాడకాన్ని నిషేధించే ఆహార భద్రత, ప్రమాణాల (ప్యాకేజింగ్) నిబంధనలు-2018ని నోటిఫై చేస్తూ న్యూస్ పేపర్లను ఫుడ్ ప్యాకేజింగ్ మెటీరియల్‌గా ఉపయోగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని దేశవ్యాప్తంగా వినియోగదారులు, ఆహార విక్రేతలు, వాటాదారులను ఎఫ్ఎస్ఎస్ఏఐ కోరింది. సురక్షితమైన, ఆమోదించిన ఫుడ్ ప్యాకేజింగ్ మెటీరియల్‌లతో పాటు ఫుడ్-గ్రేడ్ కంటైనర్‌లను మాత్రమే ఉపయోగించాలని సిఫార్సు చేసింది.

# ఆ బ్యాంకుల ఖాతాదారులకు గుడ్ న్యూస్..

## అతి తక్కువ వడ్డీకే గృహ రుణాలు




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేట్లను 250 బీపీఎస్ పెంచిన తర్వాత మే 2022 నుంచి గృహ రుణ వడ్డీ రేట్లు గణనీయంగా పెరిగాయి. ఈ పరిణామం ఇప్పటికే ఉన్న గృహ రుణ గ్రహీతలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా పెంచింది.అంతేకాకుండా ఇది సంవత్సరానికి 10 శాతం దాటిన అధిక వడ్డీ రేట్ల కారణంగా గృహ రుణం కోసం దరఖాస్తు చేయకుండా నిరోధిస్తుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొత్త రెసిడెన్షియల్ ప్రాపర్టీని పొందేందుకు గృహ రుణాలు గృహ కొనుగోలుదారులకు అత్యంత అనుకూలమైన మార్గాలలో ఒకటి. అయితే పెరిగిన వడ్డీ విశ్రాంతి కూడా అధిక ఈఎంఐ భారానికి దారి తీస్తుంది. అలాగే ఇప్పటికే ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో గృహ రుణాలు పొందిన రుణగ్రహీతలు అధిక ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తన తాజా ద్రవ్య విధాన సమీక్షలో రెపో రేటును యథాతథంగా ఉంచడంతో చాలా మంది రుణదాతలు తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తున్నారు. అయితే ఏయే బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తున్నాయో? ఓ సారి తెలుసుకుందాం.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అతిపెద్ద ప్రభుత్వ రంగ రుణదాత గృహ రుణాలపై అతి తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది. రేట్లు సంవత్సరానికి 8.60 శాతం నుంచి 9.45 శాతం మధ్య ఉంటాయి. 749 పాయింట్ల కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్న రుణగ్రహీతలు 8.60 శాతం వడ్డీ రేటుతో రుణాన్ని పొందవచ్చు. అలాగే బ్యాంక్ ప్రస్తుతం అర్హులైన రుణగ్రహీతలకు 65 బీపీఎస్ వరకు తగ్గింపును అందిస్తోంది, దీని వల్ల వడ్డీ రేటు సంవత్సరానికి 7.95కి తగ్గుతుంది. ఈ రాయితీలను పొందేందుకు చివరి తేదీ డిసెంబర్ 31, 2023గా ఉంది. అయితే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు సంవత్సరానికి 9.45 శాతం వరకు వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంవత్సరానికి 8.50 శాతం నుంచి గృహ రుణాలను అందిస్తోంది. ఈ ఆఫర్ జీతం పొందే సాధారణ ఉద్యోగులతో పాటు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు వర్తిస్తుంది.

అయితే తుది రేట్లు దరఖాస్తుదారు సిబిల్ స్కోర్, పదవీకాలంపై ఆధారపడి ఉంటాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రామాణిక రేట్లు వార్షికంగా 8.75 శాతం నుంచి 9.4 శాతం మధ్య ఉంటాయి.



# బబుల్ గమ్స్‌ని తినడంవలన లాభమా లేక నష్టమా?

బబుల్ గమ్స్ ని చిన్నపిల్లలు, పెద్దవారు అని తేడా లేకుండా అందరూ వాటిని తింటూ ఉంటారు. అయితే వాటిని మనం తినడం వలన ప్రయోజనాలు ఉన్నాయి, నష్టాలు ఉన్నాయి.

బబుల్ గమ్ తినడం వలన మన నోటి దుర్వాసన పోతుంది. దంతాలు శుభ్రంగా ఉంటాయి. మన లోని ఒత్తిడి తగ్గుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. ముఖానికి మంచి ఎక్సర్ సైజ్ లాగా పనిచేస్తుంది.

అయితే బబుల్ గమ్స్ ని ఎక్కువగా తింటే ఆరోగ్యానికి నష్టం కలుగుతుంది. మనం తింటున్నప్పుడు మన మెదడుకు ఆహారం జీర్ణం అవ్వడానికి ఎంజైములను పంపాలని సంకేతాలు పంపుతుంది. కానీ ఎప్పుడూ బబుల్ గమ్ తినేవారిలో వారి మెదడుకు ఎంజైములు విడుదల చేయాలని సంకేతాలను పంపుతుంది. కాబట్టి వారు నిజంగా ఆహారం తినే సమయంలో ఎంజైములను విడుదల చేయదు. అందువలన జీర్ణక్రియ సమస్యలు వస్తాయి. బబుల్ గమ్స్ ని ఎప్పుడు తినడం వలన వారికి కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారాన్ని తినడానికి ఇష్టపడరు. చాకోలెట్స్, చిప్స్ వంటి జంక్ ఫుడ్ తినడానికి ఇష్టపడతారు. దానివల్ల ఆరోగ్య సమస్యలు, ఊబకాయం లాంటి సమస్యలు వస్తాయి.

# రాకుండా ఉండాలంటే ఈ జ్యూస్‌లను తరచుగా తాగండి!!




చాలా మంది చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారు. గుండెపోటుకు ప్రధాన కారణం నిశ్చల జీవనశైలి మరియు మరియు ఎక్కువగా తీసుకోవడం.మనిషి ఎక్కువ కాలం జీవించాలంటే గుండె ఆరోగ్యం చాలా అవసరం. ఎందుకంటే శరీరంలోని ఇతర అవయవాల ఆరోగ్యవంతమైన పనితీరుకు అవసరమైన పోషకాలతో కూడిన రక్తాన్ని పంపేది గుండె.

ఈ ప్రక్రియలో ఆటంకం ఏర్పడినప్పుడు, శరీరంలోని అనేక భాగాలు వివిధ సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి గుండె ఆరోగ్యం చాలా ముఖ్యం. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి మరియు గుండెపోటుకు కారణమయ్యేంత బలహీనంగా ఉన్న గుండెను బలోపేతం చేయడానికి ప్రకృతి మనకు పుష్కలంగా కూరగాయలు మరియు పండ్లను అందించింది.

ఆ కూరగాయలు మరియు పండ్లను వాటి స్వచ్ఛమైన రూపంలో లేదా జ్యూస్ రూపంలో తీసుకుంటే, గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఎమ్మితీ ఋఎ% ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29 న జరుపుకుంటారు. ఈ ప్రపంచ హృదయ దినోత్సవం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇక్కడ కొన్ని పానీయాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం.

ప్రస్తుతం జ్యూస్ ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందింది. మరేమీ కాదు. ఇది మరియు కాంబినేషన్ డ్రింక్. దీనికి కొద్దిగా అల్లం కలిపి చేసిన జ్యూస్.లో విటమిన్ బి ఫోలేట్ ఉంటుంది. ఇది ధమనుల గట్టిపడడాన్ని నివారిస్తుంది మరియునియంత్రిస్తుంది. లోని బీటా కెరోటిన్ రక్తనాళాల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీని కలిగి ఉండి రక్తాన్ని శుభ్రపరుస్తుంది. ఆపిల్ సమతుల్య స్థాయిని నిర్వహిస్తుంది మరియు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కూడా ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్, కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ అదుపులో ఉండి గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

2. ఆకుకూరల రసం బచ్చలికూర, సీతాఫలం, దోసకాయ, అల్లం, నిమ్మరసం కలిపి రోజూ ఒక గ్లాసు పచ్చి రసాన్ని రోజూ తాగితే గుండె ఆరోగ్యానికి కావాల్సిన ఫోలేట్, పొటాషియం, ల్యూటిన్ మొదలైన పోషకాలు అందుతాయి.

ఈ పోషకాలు రక్తపోటును తగ్గిస్తాయి మరియు ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. ప్రధానంగా ఈ రసంలోని సీతాఫలం కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్, బ్లడ్ షుగర్ మొదలైనవాటిని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.3. ఉసిరి, ద్రాక్ష మరియు బీట్‌రూట్ రసం ఈ జ్యూస్ చాలా రుచిగా ఉండటమే కాకుండా శరీరం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన అన్ని పోషకాలను కలిగి ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించే ఉసిరికాయ )కూడా ఇందులో ఉంటుంది.



# డెంగ్యూ నివారణకు మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

దేశంలో పెరుగుతున్న డెంగ్యూ కేసుల దృష్ట్యా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధిని అరికట్టాలని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా ఆదేశాలు జారీ చేశారు.అధికారులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని, నివారణ చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు. మాండవియా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా డెంగ్యూ పరిస్థితిపై ఆయనకు సమాచారం అందించారు.ప్రకటన ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం టెస్టింగ్ కిట్‌లతో సహా రాష్ట్రాలకు అవసరమైన అన్ని సహాయాన్ని అందించింది. ఫాగింగ్ సహా ఇతర పనులకు కూడా ఆర్థిక సహాయం అందించారు. డెంగ్యూ నివారణ, నియంత్రణ కోసం కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్రాలు పాటించాలని కేంద్ర మంత్రి కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా నేడు నగరంలో వైన్ షాపులు బంద్ఈ చర్యలు ప్రమాదాన్ని తగ్గించగలవు సమీపంలో నీరు చేరడానికి అనుమతించవద్దు. మీరు కూలర్‌ని ఉపయోగించకపోతే, దానిని పొడిగా ఉంచండి.



# స్కంద

## రివ్యూ:

### రామ్ పోతినేని మాస్ యాక్షన్

డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ పోతినేని లీల జంటగా నటించిన చిత్రం స్కంద ఈ సినిమా ఎన్నో అంచనాల నడుమ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ఈ సినిమాని సిల్వర్ స్క్రీన్ పతాకం పై శ్రీనివాస చిట్టూరి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇక ఈ సినిమా నుంచి విడుదలైనటువంటి ట్రైలర్స్ సాంగ్స్ కనుక చూస్తే ఈ సినిమా మాస్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిందని తెలుస్తుంది. మరి నేడు విడుదలైనటువంటి ఈ సినిమా ఎలాంటి ఆదరణ పొందిందో ఇక్కడ తెలుసుకుందాం..

కథ: ఏపీ ముఖ్యమంత్రి కుమార్తె పెళ్లి జరుగుతూ ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి కొడుకు ఈ పెళ్లిలో పెళ్లికూతురని తీసుకొని వెళ్ళిపోతాడు. ఇలా తెలంగాణ సీఎం కొడుకును చంపే దాకా తాను నిద్రపోను అటు ఏపీ ముఖ్యమంత్రి ఛాలెంజ్ చేస్తాడు. మరి తెలంగాణ ముఖ్యమంత్రి కొడుకు నుంచి ఏపీ ముఖ్యమంత్రి కూతురికి విముక్తి కలిగిందా? ఈ సినిమాలో స్కంద

(రామ్) పాత్ర ఎంతవరకు ఉంది ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల గొడవలో ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు ఈ గొడవలు స్కంద పాత్ర ఏంటి అనే విషయం తెలియాలి అంటే ఈ సినిమాని చూడాల్సిందే.

నటీనటులు:రామ్ పోతినేని తన ఎనర్జీ లెవల్ తో ఎప్పటిలాగే మాస్ యాక్షన్ సన్నివేశాలు ఇరగదీసాడని చెప్పాలి. ఇక శ్రీ లీల ఉన్నంతవరకు పరవాలేదు అనిపించేలాగా నటించారు. ఇక వీరిద్దరూ డాన్స్ మాత్రం అదరగొట్టారని చెప్పాలి. ఇక ఈ సినిమాలో సయి మంజ్రేకర్, శ్రీకాంత్(గౌతవి వంటి ఇతర తారాగణం వారి పాత్రలకు 100% న్యాయం చేశారు. టెక్నీషియన్స్:బోయపాటిఎప్పటిలాగే ఈ సినిమాలో కూడా తన స్టైల్ లో మాస్ ఎలిమెంట్స్ అద్భుతంగా చిత్రీకరించారు. ఇక బ్యాగ్రౌండ్ సోర్స్ మ్యూజిక్ అదిరిపోయింది అని చెప్పాలి. సినిమాటోగ్రఫీ వర్క్ పరవాలేదు అనిపించింది.

ప్లస్ పాయింట్స్: మాస్ ఎలివేషన్ సీన్స్, శ్రీ లీల డాన్స్ పెర్ఫార్మెన్స్, రామ్ స్క్రీన్ ప్రజెంట్, బ్యాక్గ్రౌండ్ సోర్స్..

మైనస్ పాయింట్స్:కథ కామన్ గానే అనిపించింది, కొన్నిచోట్ల వచ్చిన సన్నివేశాలకు లాజిక్ మిస్ అయిందని చెప్పాలి.బాటమ్ లైన్: స్కంద సినిమాలు లాజిక్ లేకపోయినప్పటికీ బోయపాటి మాత్రం మ్యాజిక్ చేశారు ఒకసారి ఈ సినిమాని బోర్ కొట్టకుండా చూడవచ్చు.

రేటింగ్: 2.5/5




# కాంబినేషన్ అదిరింది..

డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, హీరో రామ్ పోతినేని కాంబినేషన్ లో 2019లో ఇస్మార్ట్ శంకర్ సినిమా రిలీజ్ అయ్యింది. రామ్ పోతినేని, పూర్తిగా పూరి మార్క్ హీరోగా మారిపోయి సిక్స్ ప్యాక్ చేసి మాస్ లుక్ లోకి వచ్చేసాడు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత లైగర్ కోసం దాదాపు మూడేళ్ల సమయాన్ని కేటాయించిన పూరి.. ఇప్పుడు మళ్లీ సంవత్సరం లోపే సినిమా కంప్లీట్ చేసి ఆడియెన్స్ ముందుకి తీసుకురాబోతున్నాడు. 2024 మార్చి 8న డబుల్ ఇస్మార్ట్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ముందుగానే అనౌన్స్ చేసి రెగ్యులర్ షూటింగ్ ని స్టార్ట్ చేసాడు పూరి జగన్నాథ్. పది రెడ్ బుల్స్ తాగిన ఎనర్జీని ఒక్క సినిమాతో ఇవ్వడానికి ప్రిపేర్ అవుతన్న ఈ కాంబినేషన్ రీసెంట్ గా ఫారిన్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకొని వచ్చింది. ఆ తర్వాత ముంబై షెడ్యూల్ ని కూడా పూర్తి చేసాడు పూరి. ఈ షెడ్యూల్ లో ఒక సాంగ్ కూడా షూటింగ్ జరిగిందని సమాచారం. ఈ ఏడాది చివరికల్లా షూటింగ్ పూర్తి చేయాలని ఫిక్స్ అయిపోయాడట పూరి.

ఆ తర్వాత రెండు, మూడు నెలల్లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకొని.. ఎట్టి పరిస్థితుల్లోను మార్చ్ 8న చెప్పిన డేట్ డబుల్ ఇస్మార్ట్ ని రిలీజ్ చేసేయా లని పూరి ప్లాన్ చేసాడని సమాచారం. లేటెస్ట్ గా ఈరోజు పూరి జగన్నాథ్ బర్త్ డే కావడంతో సంజయ్ దత్, రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ ఉన్న ఫోటోని మేకర్స్ రిలీజ్ చేసారు. ఈ పోస్టర్ ని చూస్తుంటే రీసెంట్ గా ముంబైలో జరిగిన సాంగ్ షూటింగ్ నుంచి తీసినట్లు ఉంది. రామ్ పోతినేని, సంజయ్ దత్ లు ఒకే స్టైల్ ఆఫ్ కాస్ట్యూమ్ లో ఉన్నారు, మే బీ ఇది ఆ ఇద్దరి మీటింగ్ పాయింట్ లో వచ్చే సాంగ్ అయి ఉండొచ్చు.

# ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్.2



అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ముంబై డైరీస్ 26/11వెబ్ సిరీస్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నవంబర్ 26, 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో వచ్చిన ఈ సిరీస్ తొలి సీజన్ ప్రేక్షకులను కట్టి పడేసింది. కొంకణా సేన్ శర్మ, మోహిత్ రైనా, టీనా దేశాయ్ ప్రధాన పాత్రలు పోషించగా.. డి-డే, బాట్లా హౌస్ చిత్రాల ఫేమ్ నిఖిల్ అద్వానీ ఈ వెబ్ సిరీస్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ఇక ఈ సిరీస్ సీజన్ 2 వస్తున్నట్లు మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. అయితే ఈ సీజన్ 2కు సంబంధించి రీసెంట్‌గా ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సిరీస్ నుంచి మేకర్స్ టీజర్ వదిలారు. టీజర్ గమనిస్తే.. మొదటీ సీజన్ 2008లో ముంబైలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ఉండగా.. రెండో సీజన్ ముంబై వరదల నేపథ్యంలో రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సీజన్ 2 అక్టోబర్ 6 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# గ్లామర్ డోస్ పెంచేస్తోన్న బిగ్ బాస్ బ్యూటీ.. స్రవంతి చొక్కారపు బిగ్



బాస్ గేమ్ షోకు వెళ్లే ముందు వరకు ఈ భామ గురించి ఎవవరికి పెద్దగా తెలియదు. హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఈ చిన్నది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ యంగ్ బ్యూటీ తనకు పెళ్లయిందని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. బిగ్ బాస్ గేమ్ లో తనదైన ఆట తీరుతో ప్రేక్షకులను మెప్పించింది. కానీ టాప్ 5 వరకు ఉండలేక పోయింది. కానీ ఉన్నన్ని రోజులు తన స్ట్రాటజీలతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. స్రవంతి చొక్కారపు .. బిగ్ బాస్ గేమ్ షోకు వెళ్లే ముందు వరకు ఈ భామ గురించి ఎవవరికి పెద్దగా తెలియదు. హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఈ చిన్నది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ యంగ్ బ్యూటీ తనకు పెళ్లయిందని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. బిగ్ బాస్ గేమ్ లో తనదైన ఆట తీరుతో ప్రేక్షకులను మెప్పించింది. కానీ టాప్ 5 వరకు ఉండలేక పోయింది. కానీ ఉన్నన్ని రోజులు తన స్ట్రాటజీలతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అమ్మడి క్రేజ్ భారీగా పెరిగింది.

# స్టార్ హీరోకు తల్లిగా నటించనున్న ప్రియమణి..?

ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పులి. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందు కుంది. దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒకానొక సమయంలో వరుసగా లు చేస్తూ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ ఈ అమ్మడికి టర్నింగ్ పాయింట్ అని చెప్పులి. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ప్రియమణికి వరస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ భాషల్లోనూ లు చేసింది ప్రియమణి. అయితే రానురాను ఈ చిన్నదానికి అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. దాంతో ఇప్పుడు అడపాదడపా లు చేస్తోంది. రీసెంట్ గా వెంకటేష్ నటించిన నారప్ప లో నటించింది. అలాగే తాజాగా వచ్చిన షారుఖ్ ఖాన్ జవాన్ లో కీలక పాత్రలో కనిపించింది ప్రియమణి. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రియమణి కి సంబంధించిన ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఆ హీరో మరెవరో కాదు తనతో కలిసి నటించిన ఎన్టీఆర్. ఎన్టీఆర్ కు ప్రియమణి తల్లిగా నటిస్తున్నారంటూ చక్కర్లు కొడుతున్నాయి. దేవర లో ప్రియమణి తారకు కు తల్లిగా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది.




# ఫ్లాష్ బ్యాక్ కథగా స్కంద 2 రూపొందనుంది

ఊర మాస్ సినిమాలకి కేరాఫ్ అడ్రెస్ లాంటి సినిమాలు చేసే ఏకైక డైరెక్టర్ బోయపాటి శ్రీను. బీగోపాల్, వినాయక్, రాజమౌళిల మాస్ ర్యాంపేజ్ తగ్గిన తర్వాత వారిని మించే రేంజులో మాస్ సినిమాలు చేస్తున్నాడు బోయపాటి శ్రీను. బాలయ్యని సింహ, లెజెండ్, అఖండగా చూపించి సాలిడ్ హిట్స్ కొట్టిన బోయపాటి%శా% వెంకీని తులసి చేసాడు, అల్లు అర్జున్ ని సరైనోడు అన్నాడు ఇప్పుడు రామ్ పోతినేనిని స్కందగా ప్రెజెంట్ చేసాడు. ఈరోజు రిలీజ్ అయిన ఈ మూవీ బీ,సి సెంటర్స్ లో రచ్చ లేపేలా ఉంది. బోయపాటి శ్రీను పక్కా మాస్ మసాలా మార్క్ తో స్కంద తెరకెక్కింది అనే విషయం ఇప్పటికే ట్రైలర్స్ తో చెప్పేసిన బోయపాటి శ్రీను, థియేటర్ లో కూర్చున్న ఆడియన్స్ కి మాస్ పూనకాలు తెప్పించాడట. థమన్ ఉండనే ఉన్నాడు కాబట్టి స్కంద సినిమా మాస్ ఆడియన్స్ కి దొమ్మలు అదిరేలా చేయడం గ్యారెంటీ. మార్నింగ్ షోస్ అయిపోగానే స్కంద సినిమాకి సీక్వెల్ ఉందనే విషయం బయటకి వచ్చేసింది. పార్ట్ 1 ఎండ్ లో స్కంద సినిమాకి సీక్వెల్ ఉంటుందని బోయపాటి శ్రీను చెప్పేసాడు. ట్రైలర్ లో చూపించిన ఒక వైల్డ్ క్యారెక్టర్ ని ఫ్లాష్ బ్యాక్ కథగా స్కంద 2 రూపొందనుంది. బోయపాటి శ్రీను ప్రస్తుతం స్కంద నుంచి బయటకి వచ్చి సూర్య, బాలయ్యలతో చేయాల్సిన సినిమాలని స్టార్ట్ చేసే అవకాశం ఉంది. ఈ రెండు సినిమాల్లో బోయపాటి ఏది ముందు స్టార్ట్ చేస్తాడో తెలియదు కానీ ఈ రెండు కంప్లీట్ అయ్యాకే స్కంద 2 స్టార్ట్ అవ్వనుంది. అయితే అసలు నిజంగానే స్కంద 2 ఉంటుందా లేక




ఇది జస్ట్ హైప్ కోసం అలా ఓపెన్ ఎండ్ ఇచ్చి బోయపాటి శ్రీను ఎండ్ కార్డ్ వేశాడా అనేది తెలియాలి అంటే మరికొన్ని రోజులు ఆగాలి.